మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.manananationalistvoice.com epaper.manananationalistvoice.com




ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 89 | 23 సోమవారం,ఫిబ్రవరి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

## నెల రోజుల్లో దేవాదుల మరమ్మత్తు
# పనులు పూర్తి చేయాలి



- ప్రాజెక్టుల భూసేకరణ కోసం ప్రత్యేక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తాం
- తెలంగాణా నీటి హక్కులను కాపాడుతాం

ములుగు/ఫిబ్రవరి 22/నేషనలిస్ట్ వాయిస్

జిల్లాలోని జె చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం(జేసీ,ఆర్,డీ,ఎల్,ఐ, ఎస్)లో భాగంగా భూసేకరణ కోసం జూన్ 2వ తేదీలోపు 600 కోట్లు రూపాయలు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు.శాసనసభ బడ్జెట్ సమావేశాలలోపు అన్ని అంచనాలను ప్రభుత్వం ముందుంచి ఆమోదం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.దేవాదుల పంప్ హౌస్‌ను పరిశీలించిన అనంతరం ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. నెల రోజుల్లోపు దేవాదుల పంప్ మరమ్మతు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మార్చిలో మంత్రివర్గ సమావేశంలో అన్ని అంచనాలకు ఆమోదం తెలియజేస్తామని చెప్పారు.శాసనసభ సమావేశాల సమయంలో దేవాదుల ఎత్తిపోతల పథకంపై ప్రజాప్రతినిధులు, అధికారులతో కమిటీ హాలులో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు.



మిగతా 2 లో



02

# మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ

లొంగిపోయిన దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి

# మరోసారి శరద్ పవార్‌కు అస్వస్థత

హైదరాబాద్ నేషనలిస్ట్ వాయిస్



ఎన్సీపీ అధినేత శరద్ పవార్ మరోసారి అస్వస్థతకు గురయ్యారు. శరద్ పవార్ దగ్గు, త్రోట్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ పూణేలోని రూబి హాల్ క్లినిక్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్టు ఆయన కూతురు, బారామతి ఎంపి సుప్రియో సూలే తెలిపారు. పరిస్థితి విషమించడంతోనే తరువాతి వైద్య పరిశీలన, సంరక్షణ కోసం ఆయన్ను ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది.



## తెలంగాణలో ప్రధాన పార్టీలకు పోటీగా
# మరో కూటమి

హైదరాబాద్/ఫిబ్రవరి/22/నేషనలిస్ట్ వాయిస్

తెలంగాణ రాజకీయాలు రోజురోజుకు ఆసక్తిగా మారుతున్నాయా అంటే అవుననే చెబుతున్నాయి ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు.ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ఒకరిపై ఒకరు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్న వేళ ఈ మూడు పార్టీలకు చెక్ పెట్టాలంటూ రాష్ట్రంలో మరో రాజకీయ కూటమి ఏర్పాటై కాంగ్రెస్,బీఆర్ఎస్,బీజేపీలకు ప్రత్యామ్నాయంగా 'తెలంగాణ రాజకీయ కూటమి' పేరుతో కొత్త వేదిక ఏర్పడింది.బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రొఫెసర్ లక్ష్మణ్, తెలంగాణ విఠల్,ప్రొ.గాలి వినోద్, రాష్ట్రీయ లోక్ దళ్ తెలంగాణ అధ్యక్షుడు కపిలవాయి దిలీప్ కుమార్ వంటి మేధావులు రాష్ట్రంలో మూడో శక్తి అవసరాన్ని పేర్కొన్నారు.ప్రధానంగా రాబోయే ఎన్నికల్లో ఈ మూడు ప్రధాన పార్టీలకు చెక్ పెట్టడమే లక్ష్యంగా ఈ కూటమి వ్యూహరచన చేస్తోంది.కూటమి ఏర్పాటుతో తెలంగాణలో ఆసక్తికర రాజకీయ వాతావరణం ఏర్పడింది.

### పేదలకు డబ్బుల్లేవని చెప్పే ముఖ్యమంత్రికి.. క్యాంపు ఆఫీసులకు వందల కోట్లు ఎక్కడివి?: హరీశ్‌రావు



02



# భళా అమ్మాయిలు

## ఆసియా కప్ కొల్లగొట్టిన టీమిండియా..!

హైదరాబాద్:నేషనలిస్ట్ వాయిస్

అంతర్జాతీయ క్రికెట్‌లో భారత అమ్మాయిలు వరుసగా ట్రోఫీలు పట్టేస్తున్నారు. నిరుడు హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమిడియా తొలిసారి వన్డే వరల్డ్‌కప్ ఛాంపియన్‌గా అవతరించగా.. రాధా యాదవ్ బృందం మహిళల ఆసియా కప్ రైజింగ్స్ స్టార్స్‌లో విజేతగా నిలిచింది. సెమీఫైనల్లో శ్రీలంకను చిత్తు చేసిన టీమిండియా ఆదివారం జరిగిన ఫైనల్లో బంగ్లాదేశ్‌పై పంజా విసిరింది. ఓపెనర్లు విఫలమైనా తేజల్ హసబ్నిస్(51 నాటౌట్) అర్ధ శతకంతో.. రాధా యాదవ్(38) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో మెరవగా.. ప్రేమా రావత్(3-12) ధాటికి బంగ్లా కుప్పకూలింది.

మిగతా 2లో...


# వరల్డ్‌కప్‌లో బిగ్ అప్‌సెట్

## నాకౌట్‌లో టీమిండియాకు షాకిచ్చిన సఫారీలు..!

హైదరాబాద్:నేషనలిస్ట్ వాయిస్

పొట్టి ప్రపంచకప్‌లో అజేయంగా దూసుకెళ్తున్న భారత జట్టుకు దక్షిణాఫ్రికా షాకిచ్చింది. ఏకపక్ష పోరులో టీమిండియాను ఒత్తిడిలో పడేసి.. 76 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇరుజట్లు ఇన్నింగ్స్ ఆరంభంలోనే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డాయి.


మిగతా 2 లో



# 7వ ఫిల్మ్‌ఫేర్ అవార్డు

## సొంతం చేసుకున్న అల్లు అర్జున్

### చిరంజీవి రికార్డ్‌ని సమం చేశాడుగా..!



02

మొదటిపేజీ తరువాయి

# మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ

## లొంగిపోయిన దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి

మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. కీలక నేతలు దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డి లొంగిపోయారు. వీరితో సహా 16 మంది మావోయిస్టులు తెలంగాణ ఎస్ఐబీ ఎదుట సరెండర్ అయినట్లు సమాచారం. దీనిపై ఒకటి రెండు రోజుల్లో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ తర్వాత సెక్రటరీగా దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి మావోయిస్టు పార్టీకి సారథ్యం వహిస్తున్నారు. కేంద్ర మావోయిస్టు పార్టీ సెక్రటరీగా కొనసాగుతున్నారు. ఇక మల్లా రాజిరెడ్డి కేంద్ర మావోయిస్టు పార్టీ సెక్రటరీగా పనిచేస్తున్నారు.

మొదటిపేజీ తరువాయి

# భళా అమ్మాయిలు

## ఆసియా కప్ కొల్లగొట్టిన టీమిండియా..!

46 పరుగుల తేడాతో ప్రత్యర్థిని మట్టికరిపించిన భారత్ టైటిల్ కొల్లగొట్టింది. సెమీఫైనల్లో భారీ విజయంతో శ్రీలంకను ఇంటికి పంపిన భారత ఏ జట్టు ఫైనల్లోనూ చెలరేగింది. అజేయంగా టైటిల్ పోరుకు దూసుకొచ్చిన బంగ్లాదేశ్‌ను ఆల్‌రౌండ్ షోతో దెబ్బతీసింది. శుభారంభం దక్కకపోయినా తేజల్ హసబ్నిస్(51 నాటౌట్) హాఫ్ సెంచరీతో చెలరేగగా.. రాధా యాదవ్(38) కీలక ఇన్నింగ్స్ ఆడింది. ఐదో వికెట్‌కు వీరు 69 రన్స్ జోడించి పరువు కాపాడారు. 135 పరుగుల ఛేదనలో బంగ్లాదేశ్‌ను భారత బౌలర్లు వణికించారు.

మొదటిపేజీ తరువాయి

# మరోసారి శరద్ పవార్‌కు అస్వస్థత

వారం రోజుల క్రితం కూడా శరద్ ఇదే ఆసుపత్రిలో చికిత్స పొందారు. శ్వాస తీసుకోవడంతో ఇబ్బంది, దగ్గు ఎక్కువ అవ్వడంతో ఆస్పత్రిలో చేరగా ఆయనకు చెస్ట్ ఇన్ఫెక్షన్ ఉన్నట్టు వైద్యులు గుర్తించారు. చికిత్స అనంతరం గత శనివారం డిశ్చార్జ్ అయ్యారు. డిశ్చార్జ్ తరవాత పవార్ రెండు మూడు రోజుల్లో తిరిగి ప్రజల ముందుకు వస్తారని ప్రకటించారు. తన ఆరోగ్యం గురించి ప్రార్థించినందుకు శరద్ పవార్ సోషల్ మీడియా ద్వారా కఅతజ్ఞతలు తెలిపారు. అయితే ఇప్పుడు తిరిగి ఆయన అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరడంతో కుటుంబ సభ్యులు, అభిమానులు ఆందోళన చెందుతున్నారు.

# ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాలు

హైదరాబాద్/ఫిబ్రవరి 22/నేషనలిస్ట్ వాయిస్



తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు గుడ్ న్యూస్ చెప్పింది. తెలంగాణ ఉద్యమకారులందరికీ 250 గజాల స్థలాన్ని ఇస్తామన్న తమ హామీని నిలబెట్టుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ నెలలోనే ఇందుకోసం మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసి విధివిధానాలను నిర్ణయిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 250 గజాల ఇంటి స్థలం తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొన్న ఉద్యమకారులందరికీ ఉచితంగా ఇస్తామని, అయితే దీనికి సంబంధించిన విధివిధానాలను రూపొందించాల్సి ఉంటుందని, అవి తయారు కాగానే స్థలాలను కేటాయించే ప్రక్రియ ప్రారంభమవుతుందని మంత్రి చెప్పారు. తాము ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు.

# నెల రోజుల్లో దేవాదుల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి: సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి



తెలంగాణలోని అన్ని ప్రాజెక్టుల భూసేకరణ కోసం ప్రత్యేక కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. భూములు కోల్పోయిన వారికి పరిహారం గ్రీన్ ఛానెల్ లో నిధులు మంజూరు చేస్తామని, భూ సేకరణ జాప్యం వల్ల ప్రాజెక్టుల పనులు ఆగడానికి వీలు లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గోదావరి నదీ జలాల వినియోగం, దానిపై తలెత్తిన వివాదాలు, ప్రాజెక్టుల నిర్మాణం వంటి అన్ని అంశాలపై శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో సమగ్రంగా ఒకరోజు చర్చిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. గోదావరి, కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులను కాపాడుతామని, ఆ విషయంలో ఎవరికీ ఎలాంటి సందేహాలు అక్కరలేదని పునరుద్ఘాటించారు. జె.చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం పంప్ హౌస్‌ను ముఖ్యమంత్రి పరిశీలించి ఇంజనీర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ధనసరి అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో పాటు ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి దేవాదుల ఇంటేక్ పాయింట్ వద్ద మోటార్లను పరిశీలించిన అనంతరం ప్రాజెక్టు స్థితిగతులపై ముఖ్యమంత్రి గారు సమీక్ష నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, తెలంగాణ నీటి హక్కుల విషయంలో శాశ్వత పరిష్కారం కోరుకుంటున్నాం. ఒక ప్రణాళికాబద్ధంగా ప్రాజెక్టులను పూర్తి చేయాలని ముందుకు వెళుతున్నాం. అవసరమైన నిధులను సమీకరిస్తున్నాం. ఎంతటి జఠిలమైన సమస్య అయినా చర్చల ద్వారా పరిష్కారమవుతుందని బలంగా విశ్వసిస్తా. గోదావరి, కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులను కాపాడుతూ శాశ్వత పరిష్కారం కోరుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో చర్చలు ప్రాథమిక దశలో ఉన్నాయి. మాకు ఎలాంటి బేషజాలు లేవు. అధికారుల స్థాయిలో, రెండు రాష్ట్రాల ప్రతినిధులతో చర్చల్లో తేలకపోతే కేంద్ర ప్రభుత్వం వద్ద, లేదా రివర్ మేనేజ్మెంట్ బోర్డుల వద్ద, ట్రిబ్యునళ్ల ముందు లేదా సుప్రీంకోర్టు వరకు ఏదైనా దశల వారిగా వెళ్లాలి. తెలంగాణ నీటి హక్కులను కాపాడే విషయంలో ఎవరికీ ఎలాంటి సందేహాలు అక్కరలేదు. నీటి హక్కుల విషయంలో అనవసరమైన గందరగోళానికి గురిచేయొద్దు. సహేతుకమైన విమర్శలు చేయాలి. నికర జలాలు, మిగులు జలాలు, వరద జలాలపై హక్కులను కాపాడుకుంటాం. గోదావరి నదిపై ప్రాజెక్టులను పూర్తి చేసుకుని ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేసుకోవాలి. అనవసరమైన వివాదాలు, గందరగోళపరిచే విమర్శల వల్ల ప్రయోజనం లేదు. సమైక్య పాలనలో తెలంగాణ ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయి. తెలంగాణ ఏర్పడినప్పుడు నీళ్లు, నిధులు పుష్కలంగా ఉన్నప్పటికీ విధానపరమైన లోపాలు, ఆలోచనల కారణంగానో ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయి. గడిచిన పదేళ్లలో చిత్తశుద్ధితో ప్రాజెక్టులను పూర్తి చేసి 967 టీఎంసీల నీటిని వినియోగంలోకి తెచ్చుకుని ఉంటే, వరద జలాలపైనా, వాటా నీటిని తరలించడానికి అవకాశం ఉండే. 2001 లో మొదలైన దేవాదుల రెండు దశాబ్దాలు దాటినా ఇంకా సాగుతూనే ఉంది. ప్రాజెక్టులకు సంబంధించి ఇప్పుడు నిధుల సమస్య వచ్చింది. రూ. 8.11 లక్షల కోట్ల అప్పుల భారం ఉండటం వల్ల అవసరమైన నిధులు విడుదల చేయాలంటే కొరత ఉంది. అందుకే సమీక్షించి వచ్చే రెండేళ్లలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలన్న సంకల్పంతో ఉన్నాం. అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఇప్పటికే అంచనాలు పెరిగాయని అధికారులు చెబుతున్నారు. ఈ విధానానికి ముగింపు పలకాలి. సవరించిన అంచనాలను సవరించి మంత్రివర్గం ఆమోదంతో పనులను వెంటనే పూర్తి చేయాలన్న సంకల్పంతో ఉన్నాం. తుమ్మడిహెట్టి నుంచి భద్రాచలం వరకు ఉన్న అన్ని ప్రాజెక్టులపైన పూర్తిస్థాయి సమీక్ష చేసి వాటిని పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాం. కాళేశ్వరం నుంచి చుక్కనీటిని ఎత్తిపోయకుండానే తెలంగాణలో అత్యధిక దిగుబడి సాధించాం. గోదావరి, కృష్ణా జలాలపై పక్క రాష్ట్రానికి తరలించడానికి సహకరిస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆరోపణలు సరికాదు. గోదావరి నదీ జలాలపై శాసనసభలో చర్చ చేద్దాం. సూచనలు ఇవ్వండి. చవకబారు ఆరోపణలతో ప్రయోజనం లేదు. తెలంగాణ గౌరవాన్ని దెబ్బతీయొద్దు. ప్రతిపక్షం ఇచ్చే మంచి సూచనలను స్వీకరిస్తాం. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు తెలంగాణ ప్రజల ఆస్తి. గాలికి వదిలేయం. ప్రజలకు ఉపయోగపడేలా చేస్తాం. బ్యారేజీలకు సంబంధించి ఆనకట్టలకు సంబంధించి భూమి లోపల ఎమైనా సమస్యలున్నాయా అన్న కోణంలో కూడా విశ్లేషణలు జరగాలి. ఆ ప్రాజెక్టు భవిష్యత్తులో ప్రమాదకరంగా మారకూడదన్న ఆలోచనతో ఉన్నాం. ఆ తర్వాత ఆ బ్యారేజీలను పునరుద్ధరిస్తాం అని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన మేడారం సమ్మక్కసారలమ్మ మహాజాతర బ్రహ్మండంగా సాగిందని అన్నారు. దక్షిణ కుంభమేళా తరహాలో జాతర జరిగిందని పేర్కొంటూ, మేడారం అభివృద్ధికి సంబంధించి భక్తులు నిరంతరం సందర్శించేలా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల తర్వాత మరోసారి మేడారం సందర్శించి సమీక్షిస్తానని చెప్పారు.

మొదటిపేజీ తరువాయి

# 7వ ఫిల్మ్‌ఫేర్ అవార్డు సొంతం చేసుకున్న అల్లు అర్జున్

హైదరాబాద్‌నేషనలిస్ట్ వాయిస్

పుష్ప 2 చిత్రం తర్వాత ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ రేంజ్ నిజంగా నెక్స్ట్ లెవల్‌కు చేరిందనే చెప్పాలి. ఈ సినిమా సృష్టించిన సంచలనం గురించి ఎంత చెప్పినా తక్కువే. మాస్, యాక్షన్, ఎమోషన్ ప్రతి అంశంలోనూ తన పీక్ పెర్ఫార్మెన్స్ చూపించిన అల్లు అర్జున్, బాక్సాఫీస్ వద్ద రూ.1300 కోట్లకు పైగా వసూళ్లు సాధించి సరికొత్త రికార్డులు నెలకొల్పారు. ఈ చిత్రంలో పుష్పరాజ్ పాత్రకు గాను అల్లు అర్జున్ తాజాగా మరోసారి ఫిల్మ్‌ఫేర్ అవార్డును అందుకున్నారు. బెస్ట్ యాక్టర్‌గా ఈ గౌరవం అందుకోవడం ద్వారా ఆయన కెరీర్‌లో మొత్తం 7 ఫిల్మ్‌ఫేర్ అవార్డులు పూర్తయ్యాయి. యంగ్ హీరోల్లో ఇన్ని ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకున్న నటుడిగా బన్నీ టాప్‌లో నిలవడం విశేషం. ఇక ఫిల్మ్‌ఫేర్ అవార్డుల సంఖ్యలో మెగాస్టార్ చిరంజీవికి అల్లు అర్జున్ సమానమయ్యాడు. చిరంజీవి తన కెరీర్‌లో 7 ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకోగా, ఇప్పుడు 'పుష్ప 2'తో వచ్చిన ఈ అవార్డుతో బన్నీ కూడా అదే స్థాయికి చేరుకున్నారు. తక్కువ సినిమాలతో ఈ ఫీట్ సాధించడం విశేషమని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మెగాస్టార్ చిరంజీవి లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్, స్పెషల్ లెజెండ్ అవార్డుతో కలుపుకొని 9 ఫిలిం ఫేర్ అవార్డులు ఉన్న హీరోగా నిలిచారు. కాగా, గతంలో 'పరుగు', 'వేదం', 'రేసు గుర్రం' (క్రిటిక్స్), 'రుద్రమదేవి' (బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్), 'సరైనోడు', 'పుష్ప: ది రైజ్' సినిమాలకు గాను ఫిలిం ఫేర్స్ అందుకున్నారు అల్లు అర్జున్. సినిమాల విషయానికి వస్తే, ప్రస్తుతం అల్లు అర్జున్ తమిళ దర్శకుడు అట్లీతో భారీ ప్రాజెక్ట్ చేస్తున్నారు. హాలీవుడ్ రేంజ్‌లో రూపొందుతున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉండగా, 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉందని సమాచారం. మొత్తంగా 'పుష్ప 2'తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన అల్లు అర్జున్, అవార్డుల పరంగా కూడా తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు.

# వరల్డ్‌కప్‌లో బిగ్ అప్‌సెట్

మొదటిపేజీ తరువాయి

కానీ, డేవిడ్ మిల్లర్(63), డెవాల్డ్ బ్రెవిస్(45)ల మెరుపులతో కోలుకున్న ప్రొటీస్ మ్యాచ్‌ను తమ చేతుల్లోకి తీసుకుంది.. ఆపై పేసర్ల విజృంభణతో అజేయ భారత్‌కు ఓటమిని రుచి చూపించింది. భారీ ఛేదనలో టాపార్డర్ కుప్పకూలగా.. ఆపద్బాంధవుడు సూర్యకుమార్ యాదవ్(18) సైతం తేలిపోయాడు. శివం దూబే(43) ఒంటరిపోరాటం చేసినా అది సరిపోలేదు. ఐసీసీ ఈవెంట్లలో ఒత్తిడికి లోనయ్యే దక్షిణాఫ్రికా పొట్టి ప్రపంచకప్‌లో మాత్రం చెలరేగిపోతోంది. గ్రూప్ డీ నుంచి టాపర్‌గా సూపర్ 8కు దూసుకొచ్చిన సఫారీ టీమ్.. తొలి మ్యాచ్‌లో ఫేవరెట్ భారత్‌ను ఓడించింది. 188 పరుగుల చేదనలో టీమిండియాను కార్బిన్ బాష్(2-12), మార్కో యాన్సెన్(4-22)లు దెబ్బకొట్టారు. తొలి ఓవర్లోనే ఓపెనర్ ఇషాన్ కిషన్(0)ను ఎడెన్ మర్క్‌రమ్ ఔట్ చేయగా.. యాన్సెన్ తొలి బంతి ఎడ్జ్ తీసుకోగా తిలక్ వర్మ(1) వికెట్ కీపర్ డికాక్ చేతికి చిక్కాడు.

మొదటిపేజీ తరువాయి


# పేదలకు డబ్బుల్లేవని చెప్పే ముఖ్యమంత్రికి క్యాంపు ఆఫీసులకు వందల కోట్లు ఎక్కడివి?: హరీశ్‌రావు

మూసీ సుందరీకరణ పేరిట రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ దోపిడీకి పాల్పడుతున్నాడని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. ముఖ్యమంత్రి వేసే ప్రతి అడుగు వెనుక భూ కబ్జాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారమే అని అన్నారు. పేదల ఇండ్లు కూల్చి, మెగా కృష్ణారెడ్డికి భూములు కట్టబెట్టే కుట్ర జరుగుతుందని మండిపడ్డారు. పేదలకు డబ్బులు లేవని చెప్పే ముఖ్యమంత్రికి.. వందల కోట్లతో క్యాంపు ఆఫీసులకు పైసలు ఎక్కడివని ప్రశ్నించారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు పేరుతో ఇండ్లు కోల్పోతున్న మధు పార్క్ అపార్ట్‌మెంట్ బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇంఛార్జి కార్తీక్ రెడ్డి తదితరులు కలిసి పరామర్శించారు. కేసీఆర్ ఆదేశాల మేరకు ఇక్కడికి వచ్చినట్లు తెలిపిన హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేసీఆర్‌కు మధు పార్క్ అపార్ట్‌మెంట్‌తో మర్చిపోలేని అనుబంధం ఉందని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ ఈ అపార్ట్‌మెంట్‌కు మూడుసార్లు వచ్చారని.. టీఆర్ఎస్ పార్టీ పాలసీ విజన్ డాక్యుమెంట్‌ను ఇక్కడి వార్ రూముల్లో కూర్చునే తయారు చేశారని గుర్తుచేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక.. ఇక్కడ మంచినీళ్లు లేక మీరు అపార్ట్‌మెంట్ ఖాళీ చేసి వెళ్లిపోతామంటే, అప్పటికప్పుడు ఎవీఔా అధికారులను ఆదేశించి ప్రత్యేక పైపులైన్ వేశారని తెలిపారు. అప్పటి హోంమంత్రి నాయిని నరసింహారెడ్డితో బటన్ ఆన్ చేయించి మరీ మీకు నీళ్లు ఇచ్చారన్నారు. సబితక్కకు మీరు ఒక్క ఫోన్ చేస్తే రాత్రికి రాత్రే మీ ముందు రోడ్డు వేయించారని పేర్కొన్నారు. నాడు మూసీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న సుధీర్ రెడ్డి మూసీని క్లీన్ చేయించి మీకు దోమల బెడద లేకుండా చేశారన్నారు. కేసీఆర్ ఎప్పుడూ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ఎలా పెంచాలి, ప్రజలకు ఎలా మేలు చేయాలి అని ఆలోచించారని తెలిపారు. ఈ అపార్ట్‌మెంట్‌ను నిలబెట్టే ప్రయత్నం కేసీఆర్ చేస్తే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం జేసీబీలతో దీన్ని కూల్చే ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు.

# వీభగవత్ (వి)భజన!

హిందూ జనాభా తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తూ ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలు మరోసారి దేశ రాజకీయాల్లో విభజన రేఖలు సృష్టించాయి. జనాభా చర్చ పేరుతో మతాల మధ్య అనుమానాలు రేకెత్తించాయి. ఇవి దేశాన్ని 'మెజారిటీ-మైనారిటీ' కోణంలో నిలబెట్టి రాజకీయ లబ్ధిపొందే వ్యూహమా? లేక 'విభజించు- పాలించు' విధానాన్ని బలపరిచే కోణమా? అన్న ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. మొన్న ఉత్తరప్రదేశ్ లక్నోలోని సరస్వతీ శిశుమందిర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 'హిందూ కుటుంబాలు ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చేందుకు ఆలోచించాలి' అన్నారు. భారత రాజ్యాంగం ప్రతిపౌరుడికి తన జీవనశైలిపై స్వేచ్ఛ ఇస్తుంది. కుటుంబ నిర్ణయాలను ఒక సిద్ధాంతపరమైన ఆదేశంలా చెప్పడం వ్యక్తిగత స్వేచ్ఛకు విరుద్ధం. భగవత్ 'ప్రేరణ' రాజ్యాంగం కల్పించిన హక్కులపై పరోక్ష జోక్యా నికి ఆస్కారమిస్తుంది. దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న జీవన వ్యయంలో 'ఎంతమందిని పోషించగలము' అన్నది కూడా ప్రధానం. ఇప్పుడు తల్లిదండ్రులు ఆలోచిస్తున్న ది- పిల్లలు ఎక్కువగా ఉండటం కన్నా, ఉన్న వారికి మంచి చదువు, ఉద్యోగం కల్పించాలని. గణాంకాలు చెప్పేది ఏమిటంటే- దేశంలో జనాభా వృద్ధిరేట్లు క్రమంగా తగ్గడం వాస్తవం. విద్య, పట్టణీకరణ, ఉపాధి, ఆరోగ్య సదుపాయాల పెరుగుదల వంటి సామాజిక, ఆర్థిక కారణాల వల్లే కుటుంబ పరిణామం తగ్గుతోంది. ఇది ఒక సహజ పరిణామం. దీన్ని ప్రత్యేకంగా ఒక మతానికి అంటగట్టడం, సమాజంలో అనుమానం, భయాన్ని పెంచి 'మనసంఖ్య తగ్గిపోతోంది' అన్న ఆలోచనను నాటడం మత విభజనకు దారితీయడమే. ఇది ముస్లిం, మైనారిటీ వర్గాలతో ప్రమాదమని చూపించే కుట్రలో భాగమే! ఇంకా చెప్పాలంటే, హిందువులను ఒకే ఫ్రేమ్‌లోకి తీసుకొచ్చి బంధించడం, ఇతరులు మనవారు కాదన్న ఆలోచనను నూరిపోయడం. మహిళల స్వాతంత్ర్యం, కుటుంబ ఆర్థికస్థితి, పిల్లల విద్యావకాశాలు-ఇవన్నీ పక్కనపెట్టి సంఖ్యా రాజకీయాలకే ప్రాధాన్యం ఇవ్వడం. ఇదంతా సమాజాన్ని తిరోగ మనంలో పడేసే దిశ తప్పవేరే కాదు. ముగ్గురు పిల్లల్ని కనాలన్న 'భగవత్ సూత్రం' మహిళలను 'వంటింటికే పరిమితం' చేసే ధోరణి. వారు జనంపై రుద్దాలనుకుంటున్న మనుస్మృతి చెప్పేది కూడా అదే. స్త్రీలకు ఉద్యోగం, స్వతంత్ర నిర్ణయం వంటి వాటిని రెండోస్థానంలోకి నెట్టేయత్నం. అభివృద్ధి చెందిన దేశాలు మహిళల సాధి కారతను పెంచి జనాభాను స్థిరీకరి స్తుంటే, ఇక్కడ మాత్రం వారిని 'పిల్లల్ని కనే యంత్రాలుగా' చూడటం దారుణం. 'ఇతర మతాల్లోకి వెళ్లినవారిని హిందూమతంలోకి తీసుకురావాలని' కూడా వారు సెలవిచ్చారు. రాజ్యాంగం ప్రతిపౌరుడికి ఇచ్చిన హక్కు- తన మతాన్ని అనుసరించడం లేదా మార్చుకోవడం. అయినా బలవంతపు మతమార్పిడి అన్నది 'ఆరెస్సెస్ కట్టుకథ', దాని చుట్టూ అల్లిన భావోద్వేగపు వల. కేరళలో కూడా మత మార్పిడి జరుగుతుందని ప్రచారం చేసి లెక్కలు చెప్పమంటే భిక్కముఖ మేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం నూట ఇరవై కోట్ల జనాభాలో మెజారిటీ హిందువులు ఎనభై శాతం. మిగతా అన్ని మతాల వారు కలిసి పద్దెనిమిది శాతానికి మించరు. ఇక్కడ ప్రమాదం పొంచి ఉందన్న పోలిక కూడా సరితూగదు. ఈ చర్చను భగవత్ ఇప్పుడెందుకు తీసుకొచ్చారు? ఎన్నికల ముందు ఏదో ఒక అంశాన్ని తెరపైకి తెచ్చి రాజకీయ లబ్ది పొందడం 'సంఘ పరివారానికి' వెన్నెతో పెట్టిన విద్య. రానున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో మెజారిటీ హిందువుల ఓట్లను 'తమ బుట్టలో' వేసుకోవాలన్న 'పన్నాగం'. నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతు సమస్యలు, పేద, ధనిక అసమానతలు వంటి ప్రశ్నలు, నిరసనల నుంచి ప్రజల దృష్టిమళ్లించడం. ఆయన మాటల సారాంశం ప్రత్యక్షంగా ఎవరినీ లక్ష్యంగా చూపకపోయినా, పరోక్షంగా ఒక మతాన్ని 'ఇతర'గా చూపించే వాతావరణం ఏర్పరుస్తుంది. మెజారిటీ, మైనారిటీ అన్న విభజనను సృష్టిస్తుంది. ఇది లౌకిక వాదానికి తీవ్రముప్పు. జనాభా, సంస్కృతి, మతం పేరుతో గీసే ప్రతీ విభజన రేఖను ప్రశ్నించడం, అడ్డుకోవడం పౌర సమాజం కర్తవ్యం. 'ముగ్గురు పిల్లల్ని కనాలి' అన్నది కూడా సామాజిక సలహా కాదు, అది వారి సిద్ధాంత ఎజెండాలో భాగం. 'సంఖ్య తగ్గిపోతోంది', 'సంస్కృతి ప్రమాదంలో ఉంది' అన్న భావన మెజారిటీ ఐక్యత పేరుతో చేసే రాజకీయ సమీకరణం. మైనారిటీలను అనుమానపు దృష్టితో చూపించడం, లౌకిక విలువలను బలహీన పరచడం వారి లక్ష్యాలు. అందుకే లెనిన్ అన్నారు-' ఏ నినాదం వెనుక ఏ వర్గ ప్రయోజనం దాగుందో తెలుసుకోలేనంత కాలం.. ప్రజలు మోసపోతూనే ఉంటారు' అని.

# అలంపూర్ ఆలయాలను దర్శించుకున్న కేంద్ర మంత్రి





**జోగులాంబ గద్వాల్/ఫిబ్రవరి 22/నేషనలిస్ట్ వాయిస్**

కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి దంపతులు ఆదివారం అలంపూర్ ఆలయాలను సందర్శించారు. అలంపూర్ లోని హరిత హోటల్ వద్ద గద్వాల,అలంపూర్ ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,విజయుడు,జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్,ఎస్పీ శ్రీనివాసరావు, తదితరులు మంత్రి కుమార స్వామిని శాలువాలతో సన్మానించి,పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి,అక్కడి నుండి నేరుగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు.కేంద్ర మంత్రి కుమారస్వామి దంపతులకు అర్చకులు మేల తాళాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు.కేంద్ర మంత్రి దంపతులు ఆలయంలో వినాయకుడిని దర్శించుకుని స్వామివారికి అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం జోగులాంబ అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజల్లో పాల్గొన్నారు.ఆలయ అధికారులు కేంద్ర మంత్రి కుమారస్వామి దంపతులకు వేద ఆశీర్వచనం చేసి,శేష వస్త్రంతో సన్మానించారు.స్వామి,అమ్మవారి చిత్రపటాలను,ప్రసాదాలను అందజేశారు.కేంద్రమంత్రి కుమారస్వామి మాట్లాడుతూ అలంపూర్ ఆలయాల దర్శనానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.జోగులాంబ అమ్మవారి అనుగ్రహంతో అలంపూర్ ఆలయాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. కర్ణాటక రాష్ట్రం నుంచి అలంపూర్ కు పెద్ద సంఖ్యలో భక్తులు దర్శనానికి వస్తుండడంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా చూస్తామన్నారు.ఆలయానికి మొదటిసారి రావడం జరిగిందని, అమ్మవారి దర్శనానికి మరోసారి వస్తామని పేర్కొన్నారు.మంత్రి పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గద్వాల, అలంపూర్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,విజయుడు, జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్,ఎస్పీ శ్రీనివాసరావు,డీఎస్పీ మొగిలయ్య, ఆర్డీవో శ్రీనివాసరావు, ఆలయ ఈవో దీప్తి,మున్సిపల్ కమిషనర్ శంకర్,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**యాదాద్రి భువనగిరి/ఫిబ్రవరి 22/ నేషనలిస్ట్ వాయిస్ తుర్కపల్లి ప్రతినిధి**

తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన పల్లెపాటి బిక్షపతి ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సయ్య,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కల్లూరి వెంకట నరసింహారెడ్డి,కల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొడపాక పాపయ్య,వేముల లక్ష్మయ్య,పల్లెపాటి రేణు కుమార్, పెద్దల రాజు,గుంటి శివ,వేముల మహేష్,గ్రామస్తులు పాల్గొన్నారు



# నో హెల్మెట్.. నో పెట్రోల్ !

**- జిల్లాలో నిబంధనలు కఠినతరం**

**- ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి/ఫిబ్రవరి 22/నేషనలిస్ట్ వాయిస్**



రహదారి భద్రతే లక్ష్యంగా యాదాద్రి భువనగిరి జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది.ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించేలా ప్రోత్సహించేందుకు జిల్లా కలెక్టర్ హనుమంతరావు సరికొత్త ఆదేశాలను జారీ చేశారు. ఇకపై జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో హెల్మెట్ లేని వాహన దారులకు చుక్కెదురు కానుంది. జిల్లాలో రహదారి ప్రమాదాలను కట్టడి చేసి వాహనదారుల ప్రాణాలకు భద్రత కల్పించడానికి ఈ నిర్ణయం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశ్యంగా తెలుస్తోంది.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా పౌరసరఫరాల శాఖ జిల్లాలోని అన్ని పెట్రోల్ బంక్ నిర్వాహకులకు కీలక సూచనలకు సంబంధించిన సర్క్యులర్ ను జారీ చేశారు.అవసరమైతే అవగాహన కల్పించిన పిదప పెట్రోల్ పోయాలని,హెల్మెట్ లేకుండా పెట్రోల్ కోసం వచ్చే వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించి, తప్పనిసరిగా ధరించేలా అవగాహన కల్పించాలనీ ప్రతి పెట్రోల్ బంక్ ప్రాంగణంలో హెల్మెట్ ధరించండి - ప్రాణాలను రక్షించుకోండి అనే సందేశంతో కూడిన బోర్డులను స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలనీ బంక్ సిబ్బంది వాహనదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూనే, నిబంధనలు పాటించేలా చూడటం నిర్వాహకుల బాధ్యత అని అధికారులు తెలిపినట్లు సమాచారం,అంతే కాకుండా హెల్మెట్ ధరించడం కేవలం జరిమానాల నుంచి తప్పించుకోవడానికి కాదని వారి కుటుంబానికి ఇచ్చే భరోసా అని ప్రతి పౌరుడు రహదారి నిబంధనలను పాటించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలనీ జిల్లా ప్రజలను కలెక్టర్ కోరారు.

# మల్లన్న స్వామి జాతరలో జరిగిన ఘటన అమానుషం

**- జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్**

**జయశంకర్ భూపాలపల్లి/ఫిబ్రవరి 22నేషనలిస్ట్ వాయిస్**

కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో రజక సోదరులపై జరిగిన దాడి తెలంగాణ సమాజాన్ని తీవ్రంగా కలిచివేసింది.ముఖ్యంగా ఆ దాడిలో రెండు నెలల పసికందు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరం,అమానుషమైన దుర్ఘటన అని భూపాలపల్లి జిల్లా టీఆర్పీ పార్టీ అధ్యక్షులు రవి పటేల్ అన్నారు.ఈ అమానుష ఘటనను మా మీద జరిగినట్టుగానే భావిస్తూ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ బీసీ రజక సోదరుల కోసం అండగా నిలుస్తోంది.దేవుడి దర్శనానికి వెళ్లిన వారిని కులం పేరుతో అవమానించడం,దాడి చేయడం మాత్రమే కాదు,ఆ హింసలో అమాయక శిశువు ప్రాణం పోవడం మానవత్వానికే మచ్చ ఇటువంటి ఘటనపై బాధ్యులైన వారిపై అధికారులు,ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి, దాడి చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి లేనియెడల భూపాలపల్లి జిల్లాలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు టిఆర్పి పార్టీ ఆధ్వర్యంలో చేస్తామనీ హెచ్చరించారు.బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు,వారికి పూర్తి రక్షణ కల్పించే వరకు మా పోరాటం ఆగదన్నారు. సమాజంలో ఎవరికైనా కులం పేరుతో అన్యాయం జరిగితే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముందు నిలబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు,ఎన్నికల ప్రణయ్ రాజ్,వర్కింగ్ ప్రెసిడెంట్ కొటం సురేందర్,జిల్లా కార్యదర్శి మోటాపోతుల సమ్మయ్య,జిల్లా నాయకులు ఏదునూరి స్వామి రజక పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

**యాదాద్రి భువనగిరి/ఫిబ్రవరి 22/నేషనలిస్ట్ వాయిస్**

ఆలేరు మండలం గోలనుకొండ గ్రామంలో ప్రత్యర్థి పార్టీల బలహీనత మరోసారి బహిర్గతమైంది.ఇండిపెండెంట్‌గా సర్పంచ్‌గా పోటీ చేసిన శ్రీ నవీన్ గౌడ్ సుమారు వంద మంది అనుచరులతో కలిసి మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.గ్రామ అభివృద్ధి పేరుతో ప్రజలను తప్పుదారి పట్టించిన ప్రత్యర్థి పార్టీల అసలైన స్వరూపం బయటపడిందని అభివృద్ధి చేయలేని వారు, నాయకత్వం ఇవ్వలేని వారు ఇప్పుడు ప్రజల్లో విశ్వాసం కోల్పోతున్నారని,నవీన్ గౌడ్ చేరిక ఆ పార్టీలకు గట్టి చెంపపెట్టు అని నాయకులు మాట్లాడుతూ తెలిపారు.గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,గోలనుకొండ గ్రామంలో అభివృద్ధి వేగాన్ని మరింత పెంచేందుకు బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు.గ్రామ ప్రజలు ఇప్పుడు పనిచేసే నాయకత్వాన్ని ఎంచుకుంటున్నారని స్పష్టం చేశారు.నవీన్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రయోజనాల కోసం పనిచేసే శక్తి బిఆర్ఎస్ పార్టీదేనని నమ్మి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు అండగా నిలిచి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని చెప్పారు.ఈ చేరికతో గోలనుకొండలో బిఆర్ఎస్ పార్టీ ప్రభావం మరింత బలపడిందని ఇకపై ప్రత్యర్థి పార్టీలకు అక్కడ స్థానం లేదని పార్టీ నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు,మాజీ సర్పంచులు వడ్ల శోభన్ బాబు, కందుల శంకర్,కోటగిరి పాండరి, గొలనుకొండ వార్డు సభ్యులు బాకీ రాములు,వంగాల బిక్షపతి,బాకీ హైమావతి,కొమ్మరాజుల వెంకటేష్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాకీ శ్రీను,బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు కొమ్మరాజుల అశోక్,పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ మారుపల్లి బిక్షపతి,నాయకులు శోభన్,స్వామి,కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# వందేమాతరం నిత్య నూతన గీతం

అక్షయ నవమి శుభ సందర్భంగా
వెలిసిన గీతం వందేమాతరం
దేశభక్తి భావన రగిలించె గీతం
వందేమాతరం
దేశస్వాతంత్ర సాధనకు నడుం కట్టి
గొంతు విప్పిన వారందరికీ స్ఫూర్తినిచ్చిన
గేయం వందేమాతరం.

బంకింమ్ చంద్ర చటర్జీ కలం నుంచి
జాలు వారిన అక్షర జ్ఞానం
వందేమాతర గేయం
భారతీయుడిగా పుట్టిన ప్రతివాడి గుండెల్లో
పలికిన ఘీంకారమే వందేమాతర గేయం

భారతమాత ముద్దుబిడ్డల భక్తిమంత్రం
బ్రిటిష్ వారి గుండెల్లో సింహ స్వప్నమై
నిలిచిన సమర నినాదమంత్రం

మనమంతా ఐక్యమత్యంతో ఉండాలని
కోరుకునే అమృత గీతం.
భారతదేశ ఔన్నత్యాన్ని తెలిపే మధుర
గీతం.

బ్రిటిష్ పాలనకు చరమగీతం పాడిన
గేయం వందేమాతరం
భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి
స్ఫూర్తినిచ్చిన గేయం వందేమాతరం.




రచన: మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218


# చిట్యాల మున్సిపల్ చైర్ పర్సన్ బాధ్యతల స్వీకరణా

**- పాలకవర్గానికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే వీరేశం**

**నకిరేకల్/ఫిబ్రవరి 22నేషనలిస్ట్ వాయిస్**

చిట్యాల మున్సిపాలిటి నూతన చెవర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన పందిరి గీత - రమేష్,వైస్ చెవర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన గుండెబోయిన శ్రీలక్ష్మి - సైదులు మున్సిపల్ కౌన్సిలర్లకు ఎమ్మెల్యే వేముల వీరేశం అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులను శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.చిట్యాల పట్టణ అభివృద్ధి,పారదర్శక పాలన,ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.ప్రజల ఆశయాలకు అనుగుణంగా మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డైరీ చెవర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, మున్సిపాలిటీ కమిషనర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# నేడు యథావిధిగా ప్రజావాణి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి -22నేషనలిస్ట్ వాయిస్**

ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా కొనసాగించనున్నట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# సంపాదకీయం

## గోబెల్స్ స్టోరీ!

హిట్లర్ కాలంలో జర్మనీలో నాజీ పాలన ప్రచారం కోసం గోబెల్స్ సినిమాను అత్యంత ప్రభావవంతంగా ఉపయోగించాడు. హిట్లర్‌ను దేవుడిగా కీర్తిస్తూ 1935లో వచ్చిన 'ట్రయంఫ్ ఆఫ్ ది విల్' అత్యంత ముఖ్యమైన నాజీ ప్రచార చిత్రాలలో ఒకటి. 1938లో 'ఒలింపియా' చిత్రం ఆర్యన్ జాతి అథ్లెటిక్ పరాక్రమాన్ని ప్రపంచానికి చాటితే, మిలియన్ల మంది యూదుల మారణహోమాన్ని శాస్త్రీయంగా సమర్థించడానికి 'ది ఎటర్నల్ జ్యూ' అనే డాక్యుమెంటరీ రూపొందించబడింది. ఐరోపా నుండి తుడిచిపెట్టుకుపోవాలని హిట్లర్ చేసిన ఉద్రేకపూరిత ప్రసంగం తర్వాత చప్పట్లతో ఈ డాక్యుమెంటరీ ముగుస్తుంది. అదేమాదిరిగా భారతదేశంలోనూ గోబెల్స్ తరహా సినిమాలు పునరావృతం అవుతున్నాయి. ఉన్నత కులాల హిందువులను కీర్తించే సినిమాలు, విదేశీ ముస్లిం పాలకులచే దేశం నాశనం చేయబడిందని చూపే సినిమాలు, ముస్లింలు ప్రేమ నటిస్తూ హిందూ అమ్మాయిలను కిడ్నాప్ చేసి మతమార్పిడి చేస్తున్నారని నిరూపించడానికి ప్రయత్నించే 'ది కేరళ స్టోరీ' వంటి సినిమాలు దేశంలో విద్వేషాన్ని వ్యాప్తి చేస్తున్నాయి. 1960 నాటి 'మా భూమి' వంటి సినిమాలు సామాజిక మార్పునకు ఎంతగానో దోహద పడ్డాయి. సినిమా అనేది ప్రజలను ఏకం చేయడానికి వారధిగా వుండాలి. కానీ, బిజెపి అధికారం లోకి వచ్చిన తర్వాత సినిమాను ప్రజల మధ్య విభజనలు సృష్టించే సాధనంగా మార్చారు. కేరళ ప్రజల్లోని సామరస్య తను నాశనం చేసే లక్ష్యంతో, ఉద్దేశపూర్వకంగా విడుదల చేసిన 'కేరళ స్టోరీ-2' చిత్రం రాష్ట్రంపై జరుగుతున్న మరో సాంస్కృతిక యుద్ధం. 2023లో వచ్చిన 'కేరళ స్టోరీ' చిత్రం ఆసాంతండమతోన్మాద మూకలు కేరళ గురించి వ్యాప్తిచేస్తున్న కొండంత అబద్ధాల ఆధారంగా రూపొందిన కట్టు కథ. కేరళకు చెందిన ముప్పై రెండు వేల మంది మహిళలు ఇస్లాంలో చేరారనే నినాదంతో ఈ చిత్రం విడుదలైంది. దేశంలోని లౌకిక సమాజం దీనికి వ్యతిరేకంగా తీవ్ర నిరసన వ్యక్తం చేయడంతో.. ముప్పై రెండు వేల మంది కేవలం ముగ్గురిగా మారారు. ఈ అబద్ధాల పునాదిపై నిర్మించిన కట్టుకథకు గాను సుదీప్తో సేన్ 2025లో ఉత్తమ దర్శకుడిగా జాతీయ అవార్డును అందుకున్నారు. తాజాగా 'గోస్ బియాండ్' పేరుతో విడుదలైన 'కేరళ స్టోరీ 2' టీజర్‌డ మొదటి భాగం కంటే ఎక్కువ ప్రమాదకరంగా, కేరళతో పాటు దేశవ్యాప్తంగా ఉద్రిక్తతలను మరింత రెచ్చగొట్టేదిగా వుంది. లౌకిక విలువలను, సోదరభావాన్ని నిలబెట్టిన కేరళను చూసి భయపడుతోన్న ఆర్‌ఎస్‌ఎస్, సంఘ్ పరివార్ శక్తులుడ కేరళను ఉగ్రవాదానికి పుట్టినిల్లుగా చిత్రీకరించాలనే మతతత్వ ఎజెండాతో ఈ తరహా సినిమాలను ప్రజల్లోకి వదులుతున్నారు. 'మతం పేరుతో విద్వేషాన్ని పెంచుకుంటూ పోతే, అది మన ఇంటినే దహించివేస్తుంది' అంటారు ప్రముఖ రచయిత ఖుష్వంత్ సింగ్. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక భారతదేశం. ముఖ్యంగా కేరళ రాష్ట్రండ అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి వుండే సంస్కృతికి పెట్టింది పేరు. ఆ ప్రజలను నేరస్తులుగా, ఉగ్రవాదులుగా చిత్రీకరించే ఇలాంటి సినిమాను సెన్సార్ బోర్డు ఎలా అనుమతిస్తుంది? 'ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'బీఫ్' అనే పదాన్ని, 'జానకి' అనే పేరును కూడా ఉపయోగించకుండా సినిమాలను నిరోధించారు. ఆ భాగాలను కత్తిరించిన తర్వాతనే ఆ చిత్రాలను ప్రదర్శనకు అనుమతించారు. వేర్పాటువాదాన్ని ప్రేరేపించే విషపూరిత సృజన 'కేరళ స్టోరీ-2'కు క్లీన్ యుఎ సర్టిఫికెట్ ఇవ్వడం శోచనీయం. 'సమాజంలో విభజన, విద్వేషాన్ని వ్యాప్తిచేసే లక్ష్యంతో నిర్మించిన విషపూరిత చిత్రం ఎలా అనుమతించబడుతుందో ఆశ్చర్యంగా ఉంది' అని కేరళ ముఖ్యమంత్రి సైతం ఘాటుగా స్పందించారు. కేరళ నిజమైన చరిత్ర వర్గపోరాటం, త్యాగాలు, సామాజిక సంస్కరణలతో కూడుకున్నది. సామాజిక సూచికలలో కేరళ సాధించిన పురోగతి, నిరుపేదలను విముక్తి చేసే ప్రయత్నం, కొండచరియలు విరిగిపడే భూమిలో అద్భుతంగా మనుగడ సాగించడం నిజమైన కేరళ కథ. వాస్తవాలను మసకబార్చే కట్టుకథలతో సినిమాలు తీస్తూ, విద్వేషాన్ని ప్రచారం చేయడం దేశ భవిష్యత్‌కు మంచిది కాదు. విచక్షణను వినియోగించవలసిన సెన్సార్ బోర్డు పెద్దలు పరివార్ కళ్లజోళ్లు తొలగించి వాస్తవాలను పరికించాలి. కేంద్ర పాలకుల ఒత్తిళ్లకు తలొగ్గడం తగదు. ప్రజలు ఇటువంటి విద్వేష రాజకీయ చిత్రాల పట్ల అప్రమత్తంగా వుండాలి.

# మార్చి 1 నుండి బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచార భేరి




### - సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపు

### పార్లమెంటులో చర్చలు లేవు ఏకపక్ష నిర్ణయాలే పరమావధి

### ఉపాధి హామీ రద్దు,లేబర్ కోడ్స్ తీసుకురావడం దుర్మార్గం.

### నాగర్ కర్నూల్ ఘటనపై సీ.ఐ, ఎస్.ఐలపై చర్యలు తీసుకోవాలి

**జోగులాంబ గద్వాల/అలంపూర్/ఫిబ్రవరి 22 నేషనలిస్ట్ వాయిస్**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ మార్చి 1 నుండి నిర్వహించబోయే రాష్ట్రవ్యాప్త క్యాంపెయిన్‌లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపు నిచ్చారు.ఆదివారం అలంపూర్ చౌరస్తాలో జి.రాజు అధ్యక్షతన జరిగిన సీపీఐ(ఎం) జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ,పార్లమెంటులో ప్రజాస్వామ్యాన్ని బీజేపీ అపహాస్యం చేస్తోందని విమర్శించారు.గ్రామీణ పేదలకు కొండంత అండగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని అఖిలపక్షాలతో చర్చించకుండా ఏకపక్షంగా రద్దు చేసి, 'వికసిత్ భారత్ జి రాంజీ' బిల్లును ఆమోదించుకోవడం పేదల పొట్ట కొట్టడమేనన్నారు. విద్యుత్ సవరణ బిల్లు ద్వారా పేదలకు అందే సంక్షేమ పథకాలను దూరం చేస్తున్నారని, విత్తన సవరణ బిల్లుతో వ్యవసాయాన్ని పూర్తిగా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. బ్రిటిష్ వారితో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి,నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకు రావడం ద్వారా కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని ధ్వజమెత్తారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా,ఆర్థిక పరిస్థితిని సాకుగా చూపుతూ కాలయాపన చేస్తోందని విమర్శించారు.

**నాగర్ కర్నూల్ ఘటనపై డిమాండ్..**

నాగర్ కర్నూల్ జిల్లాలో దైవ దర్శనానికి వెళ్లిన మహిళపై అగ్రకుల అహంకారం తో దాడి చేసి,చిన్నారి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధ్యులైన ఎస్సై,సిఐ శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని, బాధితులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ శ్రీరామ్ నాయక్, సీనియర్ నాయకులు కిల్లె గోపాల్,జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి,జిల్లా కమిటీ సభ్యులు పరంజ్యోతి,వి.వి. నరసింహ,ఉప్పేర్ నరసింహ,నర్మద మరియు మండలాల నాయకులు ఈశ్వర్,ఎం.వెంకటేశ్వర్లు,మధు,అలీ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# వెన్నం సోదరులకు సీఎం పరామర్శ

**మహబూబాబాద్/ఫిబ్రవరి 22నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం మహబూబాబాద్ జిల్లా రెడ్యాల గ్రామానికి చేరుకుని, ఇటీవల మరణించిన వెన్నం రాఘవేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన రాఘవేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా వెన్నం సోదరులైన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి,బిగ్ టీవీ గ్రూప్ చైర్మన్ వెన్నం విజయ్‌లను ప్రత్యేకంగా కలిసి ఓదార్చారు.సీఎం పర్యటన సందర్భంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి,కొండ సురేఖ, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్,మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు.అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.సీఎం రాకతో రెడ్యాల గ్రామం జనసంద్రంగా మారింది.ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు వెన్నం రాఘవేందర్ రెడ్డి మరణం గ్రామానికి తీరని లోటని పేర్కొంటూ,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.



# ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద 163 BNSS (సెక్షన్ 144) అమలు

**రాజన్న సిరిసిల్ల/ఫిబ్రవరి 22/నేషనలిస్ట్ వాయిస్**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణ నేపథ్యంలో సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన 10 పరీక్షా కేంద్రాల వద్ద తేది: 25-ఫిబ్రవరి2026 నుండి 18-0మార్చ్ 2026 వరకు ప్రతిరోజు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు 163 దీచీూా (సెక్షన్ 144) అమల్లో ఉంటుందని సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

**అమలులో ఉండే నిబంధనలు**

ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద గుమికూడరాదు. నిషేధిత వస్తువులతో పరీక్షా కేంద్రాల వద్ద సంచరించరాదు. పరీక్షా కేంద్రం నుండి 200 మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ సెంటర్లు ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు మూసివేయాలి. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు,తల్లిదండ్రులు మరియు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీర్లా ఫౌండేషన్ చైర్ పర్సన్ అనిత

**యాదాద్రి భువనగిరి/ఫిబ్రవరి 22/నేషనలిస్ట్ వాయిస్**

తిరుమలాపూర్ ఎఖ= కన్వెన్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ వంగ రాజిరెడ్డి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధువు వరులను ఆలేరు బీర్లా ఫౌండేషన్ చేర్ పర్సన్ బీర్ల అనిత ఐలయ్య ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో ఆలేరు మార్కెట్ కమిటీ చేర్మెన్ ఐనాలా చైతన్య మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ధనావత్ శంకర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు చాడ భాస్కర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, రుస్తాపూర్ మాజీ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్, వీరారెడ్డి పల్లి ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్,సీనియర్ నాయకులురేణుక వెంకట్ యాదవ్,కనకరాజు,జల్తారీ మధు, సముద్రల వెంకటేష్, నర్సింహులు, చాడ కరుణాకర్ రెడ్డి,రత్నాల శేఖర్,వంగ దయాకర్ రెడ్డి,బానోత్ వినోద్ నాయక్,బానోత్ వినోద్ నాయక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# నూతనంగా ఎన్నుకోబడిన పద్మశాలి కౌన్సిలర్లకు సన్మానం

నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 23 సదాశివపేట న్యూస్

స్థానిక చేనేత సహకార సంఘం భవనం నందు నూతనంగా ఎన్నుకోబడిన పద్మశాలి కౌన్సిలర్లను సన్మానించారు. 26వ వార్డు అపర్ణ శివరాజు పాటిల్ లింగాయత్. పద్మశాలి కౌన్సిలర్లు ఒకటవ వార్డు న్యాలం అర్జున్ ఫణి కృష్ణ,నాగుల మానెమ్మ రాములు వైద్యం ప్రియాంక పవన్ కుమార్,బిట్ల నికిత ప్రేమ్ కుమార్ మరియు పద్మశాలి పెద్దలను పద్మశాలి సేవా సమాజం అధ్యక్షుడు మేకల జనార్దన్ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చింతా ఆనంద్ కుమార్ మరియు పాతకేరి అధ్యక్షుడు చిల్వరి రవి కార్యదర్శి కొంగరి ప్రభు కోస్గి నర్సింలు గొల్ల కేరి అధ్యక్షుడు గుజ్జరి ఆంజనేయులు కార్యదర్శి మధునాల నర్సింలు హాట్కరి పేట అధ్యక్షుడు అడ్డగట్ల మనోహర్ కార్యదర్శి ఎన్నం మల్లేశం లోపలి కోట అధ్యక్షుడు మునిపల్లి రామకృష్ణ కార్యదర్శి విజయ్ కుమార్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ అధ్యక్షులు అంబటి విశ్వనాథం చికుర్తి అంబయ్య గాజుల కృష్ణ భీమనపల్లి నర్సింలు చిలువరి మల్లేష్ సోమశంకర్ మధునాల నర్సింహులు మేనేజర్ చిలువరి వెంకటేశం గోనె శంకర్ కృష్ణ నాగుల విజయకుమార్ సగం రాములు, శ్రీనివాస్ కోట రవీందర్ విశ్రాంత ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు నిమ్మాయిల మల్లేశం చింతా జనార్ధన్ పద్మా మాణిక్యం వైద్యం శ్రీశైలం ప్రభాకర్ శ్రీనివాస్ మల్లేశం నర్సింలు, రుమాల కృష్ణ చింత ఆదర్శ కుమార్ నాగారం రాము పండాల జగన్నాథం చింతశేఖర్ నాగారం శివశంకర్ తదితర సభ్యులు హాజరై ఘనంగా సన్మానించారు.



# దైవానుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలి

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 23 జిన్నారం న్యూస్

జిన్నారం మున్సిపల్ పరిధిలోని తాంబేలు గుట్టపై నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ శ్రీ జీవన జ్యోతిర్లింగ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. నూతనంగా నిర్మిస్తున్న దేవాలయ అభివృద్ధి కోసం చిమ్ముల గోవర్ధన్ రెడ్డి గారు రూ.1,51,000/- (ఒక లక్ష యాభై ఒక వేల రూపాయలు) విరాళంగా దేవాలయ కమిటీ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవానుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని, సమాజంలో శాంతి, ఐక్యత, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు.మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, సహా స్థానిక ప్రజాప్రతినిధులు, దేవాలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.



# భయపడకండి.. మీకు అండగా ఉంటాం..

## మధు పార్క్ అపార్ట్‌మెంట్ వాసులకు హరీశ్‌రావు భరోసా

కేసీఆర్ మంచి నీళ్లు ఇచ్చి బతుకులను నిలబెడితే.. సీఎం రేవంత్ రెడ్డి బుల్డోజర్లు పెట్టి వారి జీవితాలను కూలగొడుతున్నాడని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. డీపీఆర్ లేదు.. ఎఫ్‌టీఎల్ తేలలేదు.. అనుమతులు లేవు.. ఏ చట్టం ప్రకారం ఇండ్లు ఖాళీ చేయమని నోటీసులు ఇస్తున్నారని మండిపడ్డారు. ఇండ్లు కూల్చే బదులు నీళ్ల ట్యాంకులో విషం కలిపి చంపండి అని తల్లులు ఆవేదన చెందుతున్నా ఈ ప్రభుత్వానికి కనీస కనికరం లేదా అని ప్రశ్నించారు. మధు పార్క్ అపార్ట్‌మెంట్‌కు ఇచ్చిన నోటీసులు భేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు పేరుతో ఇండ్లు కోల్పోతున్న మధు పార్క్ అపార్ట్‌మెంట్ బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇంఛార్జి కార్తీక్ రెడ్డి తదితరులు కలిసి పరామర్శించారు. కేసీఆర్ ఆదేశాల మేరకు ఇక్కడికి వచ్చినట్లు తెలిపిన హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మేం మూసీ శుద్ధికి వ్యతిరేకం కాదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఎస్టీపీలు కట్టు, మురుగునీరు రాకుండా చెయ్, కేసీఆర్ కట్టిన కాళేశ్వరం పైపులైన్లతో గోదావరి నీళ్లతో మూసీని శుద్ధి చెయ్. కానీ మూసీ అభివృద్ధి పేరిట పేదల ఇండ్లు కూల్చడాన్ని మాత్రమే మేం వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. బాపు ఘాట్ వద్ద అహింసా మూర్తి గాంధీ విగ్రహం పెట్టి ఆరాధించాలి తప్ప.. ఆ విగ్రహం, నిర్మాణం పేరిట ప్రజల ఇండ్లు కూల్చుతూ, హింసాత్మక మార్గంలో భయాందోళనలకు గురిచేయడం దుర్మార్గమని మండిపడ్డారు. ఇండ్లు ఖాళీ చేస్తారా, లేక జేసీబీ పంపి కూల్చమంటారా అని అధికారులు బెదిరిస్తున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డికి ఈ అపార్ట్‌మెంట్ అంటే కేవలం ఇటుకలు, సిమెంట్ మాత్రమే కావచ్చు.. కానీ ఒక మధ్యతరగతి వాడికి రెక్కలు ముక్కలు చేసుకుని, బ్యాంకుల చుట్టూ తిరిగి అప్పులు తెచ్చుకుని కట్టుకున్న జీవితకాలపు సొంతింటి కల అది అని పేర్కొన్నారు. ఇండ్లు కూల్చడమంటే ఇక్కడి బతుకులను కూల్చడమే అని స్పష్టం చేశారు. పసిపిల్లలు కంటిమీద కునుకు లేకుండా రేపు పరీక్షలు ఎలా రాస్తారని ప్రశ్నించారు. నీకేంటి రేవంత్ రెడ్డి.. జూబ్లీహిల్స్‌లో 100 కోట్లతో ప్యాలెస్ కట్టుకుంటున్నావు. రోడ్డున పడేది ఈ పేదలు అని అన్నారు.

# జిన్నారం శ్రీ జీవనజ్యోతి జ్యోతిర్లింగం క్షేత్రం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

## - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 23 జిన్నారం న్యూస్

జిన్నారం మున్సిపల్ కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ జీవనజ్యోతి జ్యోతిర్లింగం దేవాలయంలో ఆదివారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలలో భక్తి భావం పెంపొందించేలా నూతన ఆలయాలు నిర్మించడం హర్షించదగ్గ విషయం అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో 200లపైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు.. జీవనజ్యోతి జ్యోతిర్లింగం దేవాలయానికి గతంలోనే 16 లక్షల రూపాయల విరాళం అందించడం జరిగిందని.. భవిష్యత్తులోనూ సంపూర్ణ సహకారం






అందిస్తానని హామీ ఇచ్చారు. దేవాలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శివ భక్తుల విజ్ఞప్తి మేరకు ఆలయం పరిధిలో సన్నిధానం నిర్మిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు. నాయకులు, గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# లక్డారం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

## పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి





నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 23 పటాన్ చెరు న్యూస్

ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని లక్డారం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం లక్డారం గ్రామంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు ఓటములు అత్యంత సహజమని.. అంతిమంగా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. అతి త్వరలోనే గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామంలో పార్టీ పటిష్టతకు ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో కార్యకర్తలకు కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఇస్నాపూర్ మున్సిపల్ పాలకమండలి సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో పటాన్చెరు మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, ఇస్నాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మోటె సుమలత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, రాములు గౌడ్, మోటె కృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతి నగర్ డివిజన్‌లో విజయ ఫ్యూచర్ కిడ్స్ 22వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 23 రామచంద్రపురం న్యూస్

భారతి నగర్ డివిజన్‌లోని విజయ ఫ్యూచర్ కిడ్స్ పాఠశాల 22వ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ విజయ మరియు చెరుకుపల్లి రాధాకృష్ణ ని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమం లోఎల్ఐజీ కాలనీ సొసైటీ అధ్యక్షులు యాదగిరి రెడ్డి , డైరెక్టర్ సామ్యుల్ జాన్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.




# టీనేజ్‌లోనే ప్రేమ.. పెళ్లైన నాలుగేళ్లకే విడాకులు.. తప్పు చేశానంటున్న యువ స్పిన్నర్..!

ఇటీవల కాలంలో భారత క్రికెటర్లు తమ ఆటతోనే కాకుండా విడాకులతోనూ నెట్టింట వైరలవుతున్నారు. రెండేండ్ల క్రితం హార్దిక్ పాండ్యా (ఝతీసఱఅ ్ఖఱఅఝ), ఈమధ్యే యజ్వేంద్ర చాహల్ (ఖఓజవఅతీఝ జష్ఘుష్ఘుశ్రీ) డైవోర్స్‌తో వార్తల్లో నిలువగా.. ఇప్పుడు యువ ఆటగాడు రాహుల్ చాహర్ (ఞష్ట్రబశ్రీ జష్ఘుష్ఘుతీ) సైతం ఇదే దారి ఎంచుకున్నాడు. 22 ఏళ్లకే చిన్ననాటి స్నేహితురాలిని పెళ్లి చేసుకున్న చాహర్.. నాలుగో వార్షికోత్సవానికి ముందే విడాకులు తీసుకున్నాడు. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించాడు. భార్యతో విడిపోవాలనే నిర్ణయానికి కొన్ని ప్రధాన కారణాలు ఉన్నాయంటున్నాడీ మిస్టరీ స్పిన్నర్.ఐపీఎల్‌తో వెలుగులోకి వచ్చిన దీపక్ చాహర్ సోదరుడే రాహుల్ చాహర్. భారత జట్టుకు సైతం ఆడిన అతడిది ప్రేమ వివాహం. టీనేజ్‌లోనే తన చిన్ననాటి స్నేహితురాలు ఇషానీ జోహర్ (×ంష్ఘుఅఱ జీశీష్ఘుతీ)తో చాహర్ ప్రేమలో పడ్డాడు. ఇరుకుటుంబాల అంగీకారంతో 2019లోనే అంటే.. 19 ఏళ్లకే వీరి నిశ్చితార్థం జరిగింది. అయితే.. కరోనా కారణంగా మూడేళ్లకు చాహర్, ఇషానీ పెళ్లి చేసుకున్నారు. గోవాలో మార్చి 9న మనువాడే సమయానికి ఇద్దరి వయసు 22 మాత్రమే. అయితే.. ఏమైందో తెలియదు నాకు విడాకులు కావాలంటూ కోర్టు చుట్టూ తిరిగాడు. ఎట్టకేలకు చాహర్ ప్రయత్నాలు ఫలించాయి. ఈ విషయాన్ని అభిమానులతో పంచుకుంటూ తాను స్వేచ్ఛ పొందానని చెబుతున్నాడీ యువ క్రికెటర్.'చిన్న వయసులోనే నేను వైవాహిక జీవితంలో అడుగుపెట్టాను. నన్ను నేను పూర్తిగా అర్థం చేసుకోకముందే, నా విలువేంటో తెలుసుకోకముందే.. నేను కలలు కన్న జీవితాన్ని నిజం చేసుకోవడానికి ముందే పెళ్లి చేసుకున్నా. అందుకు ప్రతిఫలంగా నేను ఊహించని కొన్ని పాఠాలు నేర్చుకున్నా. గత 15 నెలలైతే నరకంగా తోచాయి. తరచూ కోర్టు మెట్లు ఎక్కిదిగాను. ఈ సమయంలోనే ఓపికగా, ప్రశాంతంగా ఉండడం.. మనోధైర్యం కలిగి ఉండడం ఎంత ముఖ్యమో తెలుసుకున్నా. ఈ రోజు నా జీవితంలో ఒక అధ్యాయం ముగిసింది. న్యాయపరమైన లాంఛనాలు పూర్తికావడంతో విడాకులు వచ్చాయి.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

## మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్





**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 23 అమీన్ పూర్ న్యూస్**

విద్యార్థులు బాగా కష్టపడి చదువుకొని అన్ని రంగాల్లో రాణించాలని అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ అన్నారు. శనివారం నాడు బీరంగూడ జిహెచ్ఎంసి పరిధిలోని శ్రీ వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఏర్పాటు చేసిన వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నరసింహ గౌడ్ మాట్లాడుతూ పిల్లలు చదువులతో పాటు క్రీడారంగంలో దృష్టి సారించాలని కోరారు. నేటి యువత ప్రధానంగా డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ యొక్క ప్రాంతంలో శ్రీ వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ బ్రాంచులు మరిన్ని ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించాలని కోరారు. అనంతరం విద్యార్థులు అలరించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ యొక్క కార్యక్రమంలో ఇంద్రేశం జ్ఞానేశ్వర్, పాఠశాల నిర్వాహకులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన దేవాలయ నిర్మాణాలకు భూమి పూజ

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 23 అమీన్ పూర్ న్యూస్**

అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని గండిగూడెం కాలనీలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శివ పంచాయతం రామాలయం, ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణాలకు ఆదివారం ఉదయం ఏర్పాటు చేసిన భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి.పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెంపొందించేందుకు నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని ఆయన తెలిపారు. హాజరైన అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, జిన్నారం మాజీ జెడ్పీటిసి బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్, నగేష్, శ్రీకాంత్, ఉపేందర్, కృష్ణ, రాములు, గోపాల్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు



# ధన్వంతరి ఆసుపత్రి ని ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 23 హైదరాబాద్ న్యూస్**

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాద్ లోని అత్తాపూర్ లో నూతనంగా నిర్మించిన ధన్వంతరి ఆసుపత్రి ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లో అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య, విద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఆధునిక వైద్య సేవలకు హైదరాబాద్ నగరం హబ్ గా అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రం లో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సామాన్యులకు ఉచితంగా కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలను అందుబాటులో ఉంచామన్నారు. ఆధునిక హంగులతో ఏర్పాటు చేసిన ధన్వంతరి ఆసుపత్రి నిర్వాహకులను అభినందించారు. మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆకాంక్షించారు.



# పూల్ సింగ్ నాయక్ కు న్యాయవాద పట్టా

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 23 సంగారెడ్డి న్యూస్**

గిరిజన విద్యార్థి సంగం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల్ సింగ్ నాయక్ దీ.వాఎ., వాదీ విద్యను విజయవంతంగా పూర్తి చేసి న్యాయవాద పట్టాను అందుకున్నారు. తెలంగాణ లా సెట్ కన్వీనర్ డా. బి. విజయ లక్ష్మీ చేతుల మీదుగా ఆయన పట్టాను స్వీకరించారు.విద్యార్థి దశ నుంచే గిరిజన విద్యార్థుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న పూల్ సింగ్ నాయక్ కి న్యాయవాద పట్టా రావడం ఆనందదాయకమని, ఇది తన సామాజిక సేవకు మరింత బలం చేకూరుస్తుందని తెలిపారు. ఇకపై చట్ట పరిజ్ఞానంతో గిరిజనులు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం మరింత సమర్థంగా పనిచేస్తానని చెప్పారు.



# విగ్రహ ప్రతిష్టాపన లో పాల్గొన్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 23 జిన్నారం న్యూస్**

జిన్నారంలో నూతన శివాలయ విగ్రహా, ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి మరియు సంగారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ పరమ శివుడి దయతో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని కోరుకున్న. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి , తదితరులు ఉన్నారు.



# నందిగామ మల్లన్న జాతరలో పాల్గొన్న బి గడిల శ్రీకాంత్ గౌడ్

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 23 పటాన్ చెరు న్యూస్**



పటాన్ చెరు మండలం నందిగామ గ్రామంలో జరిగిన శ్రీశ్రీశ్రీ బ్రహ్మారాంబిక మల్లికార్జున స్వామివారి జాతర మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న పటాన్ చెరు మాజీ జెడ్పీటీసి గడీల శ్రీకాంత్ గౌడ్.ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ సుమలత శ్రీకాంత్ యాదవ్ ,నందిగామ మాజీ ఉపసర్పంచ్ పల్లె శ్రీశైలం,ఇస్నాపూర్ కౌన్సిలర్ మచ్చ కిషోర్ రెడ్డి ,బీఆర్ఎస్ నాయకులు మోట కృష్ణ ,బీఆర్ఎస్వీ నాయకులు మేరాజ్ ఖాన్ ,ఇస్నాపూర్ మాజీ వార్డు సభ్యులు గోవర్ధన్ రెడ్డి ,గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 59 ఎస్సీల వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్ కేటాయించాలి

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 23 నర్సాపూర్ న్యూస్**



రాబోయే GHMC హైదరాబాద్, వీవీజ మల్కాజిగిరి , CMC సైబరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు సమన్యాయం పాటిస్తూ , 59 SC ల వర్గీకరణ ల ప్రకారం రిజర్వేషన్లు కేటాయిం చాలని జనసేన పార్టీ నర్సాపూర్ నియోజకవర్గం నాయకురాలు శాఖమూరి కృష్ణవేణి కోరారు . విలేకరులతో మాట్లాడుతూ కార్పొరేషన్ కార్పోరేటర్ ఎన్నికల్లో రిజర్వేషన్ ప్రకారం తో పాటు మహిళలకు కూడా 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, అప్పుడే సమన్యాయం పాటించినట్లు అవుతుందని, తద్వారా అన్ని వర్గాల సంక్షేమానికి పెద్ద పీట వేసినట్లు ఉంటుందని అభిప్రాయపడ్డారు. 300ల వార్డు లలో SC ఉప కులాల కు 59 వార్డు లో వాజ లకు అన్ని రాజకీయ పార్టీలు సమన్యాయం చేయాలని కోరారు. ఎన్నికల్లో కూడా డబ్బులు ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వకుండా గెలుపు గుర్రాలకు సమశీత స్థానం కల్పించి అభివృద్ధికి బాటలు వేయాలని హోళియదాసరి కృష్ణవేణి మరియు హోలియా దాసరి యాదగిరి అభిప్రాయపడ్డారు.

# ప్రతీ ఒక్కరు పాల్గొని చెరువుల సంరక్షణ కొరకు కృషి చేయాలి

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 23 శేరిలింగంపల్లి న్యూస్**

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అంబర్ చెరువు కట్టమీద పరిసరాలలో ఉన్న చెత్తను సంత్ నిరంకారి మిషన్ 'ప్రాజెక్ట్ అమృత్' లో భాగంగా 'స్వచ్ఛమైన జలం స్వచ్ఛమైన మనస్సు' అనే నినాదంతో పూజ్య సద్గురు మాతా సుదీక్షా జీ మహారాజ్ వారి దివ్య ఆదేశాల మేరకు నాల్గొవ దశలో నిర్వహిస్తున్న చెరువుల సంరక్షణ కార్యక్రమంలో భాగంగా అంబీర్ చెరువు కట్టమీద పరిసరాలలో ఉన్న చెత్తను తొలగించి శుభ్రం చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హైదర్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మరియు అల్విన్ కాలనీ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై సంత్ నిరంకరి చారిటబుల్ ఫౌండేషన్ సభ్యులను అభినందించడం జరిగింది. జల వనరుల ప్రాముఖ్యతను తెలియచేస్తు నదులు, సరస్సులు, చెరువులు, బావులు మరియు జలపాతాల వంటి సహజ జల వనరుల సంరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు పాల్గొని చెరువుల సంరక్షణ కొరకు కృషి చేయాలని తెలియచేసారు. కార్యక్రమంలో నిరంజన్ గౌడ్, గోపాల్, షౌకత్ అలీ మున్నా, లింగం, సత్తయ్య, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మెదక్ కలెక్టర్ ను కలిసిన నర్సాపూర్ చైర్మన్ మరియు కౌన్సిలర్స్

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 23 నర్సాపూర్ న్యూస్**

శనివారం మెదక్ కలెక్ట రేట్లో జిల్లా కలెక్టర్ అయిన రాహుల్ రాజును నర్సాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మరియు కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేయడం జరిగింది.అనంతరం జిల్లా కలెక్టర్ అయిన రాహుల్ రాజ్ నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అయిన లక్ష్మి రాజు యాదవ్ ను సన్మానించారని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అన్నారు. నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ రాహుల్ రాజును కోరినట్లు చెప్పారు. మున్సిపల్ చైర్మన్ లక్ష్మి వెంట వెంట పిఏసిఎస్ మాజీ చైర్మన్ రాజు యాదవ్ తో పాటు స్థానిక కౌన్సిలర్లు సుధీర్ గౌడ్, ఆఫ్రిన్ మన్నాన్, ఇలియాస్ ఖాన్, నర్సమ్మ రవి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



# పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేసిన గుమ్మడిదల మండల అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 23 గుమ్మడిదల న్యూస్**


కానుకుంట గ్రామంలోని ముదిరాజ్ సంఘం పెద్దమ్మ తల్లి దేవస్థానం నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం అందజేసిన గుమ్మడిదల మండల అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి.



## చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ పిబ్రవరీ 22**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ మొదటి విద్యాశాఖా మాత్యులు స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 68 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించనైనది. ముందుగా స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,విప్లవ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,కొణతాల రామకృష్ణ, నగర కాంగ్రెస్ నాయకులు జహీర్ భాయ్,కల్వకుంట్ల గోపాల్,కిలారి అనిల్ కుమార్, దొడ్డా ప్రవీణ్ కుమార్, ఏలూరి రవికుమార్,



## ఆరు జిల్లాల పార్టీ కార్యకర్తల సమావేశం మద్దిశెట్టి

**భద్రాద్రి బ్యూరో నేషనలిస్ట్ వాయిస్పిబ్రవరి 22**

ఎన్సిపీ ఎన్ వై సి ఎండిపి మహాకూటమి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఆరు జిల్లాల పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ప్రధానంగా డాక్టర్ మద్దిశెట్టి సామెల్ కి జాతీయ కమిటీలో స్థానం కల్పిస్తూ ఒరిస్సా స్టేట్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఇన్చార్జులుగా నియమించినందుకు తెలంగాణ ప్రజలు డాక్టర్ మద్దిశెట్టి సామెల్ కి ఘన సన్మానం ఏర్పాటు చేశారు అదే క్రమంలో తెలంగాణలో ఆంధ్రప్రదేశ్ లో ఎన్సిపి పార్టీ బలోపేతమైన చోట్ల లో అజిత్ దాదా పవర్ విగ్రహావిష్కరణలు జరపాలని ధీరజ్ శర్మ నేతృత్వంలో రానున్న రోజుల్లో ఎన్సిపీ ఎన్ వై సి పార్టీలో మెరుగైన పాత్ర పోషించే విధంగా చూసుకోవాలని డాక్టర్ మద్దిశెట్టి సామెల్ పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మైబాద్ జిల్లా ఖమ్మం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనగాం జిల్లా రంగారెడ్డి జిల్లా ఆరు జిల్లాల నుంచి ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రాజుల పాటి ఐలయ్య పునకా రాందాస్ ఉంకే వెంకన్న కిన్నెర రామకృష్ణ సూర్య సీతారాములు ఈసం నాగలక్ష్మి బానోత్ జ్యోతి పుట్ట బంతి హరిబాబు ఈదుల రవి ధనసరి సారమ్మ ఓరుగంటి రమేష్ కుంజ నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు






## ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అణగదొక్కుతున్న కాంగ్రెస్ పార్టీ

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 22**

సిరిసిల్ల లో బీజేపీ పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్థానిక అంబెద్కర్ చౌరస్తా వద్ద నిరసన వారు మాట్లాడుతూ కామారెడ్డి ఏమ్మెల్యే ఇంటి పైకి దాడికి నిరసనగా సిరిసిల్ల బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంబెద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది,కామారెడ్డి ఎమ్మెల్యే ను పరామర్శించడానికి రాష్ట్ర అధ్యక్షులు వెళ్తువుంటే వారిని కూడా గృహ నిర్భంధం చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటారు ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అనగదొక్కుతున్నారు ఇది ప్రజపాలన కాదు గద్దల పాలన అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మీద బీజేపీ పార్టీ పోరాటం ఇలాగే కొనసాగుతది ప్రజల హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకోం ప్రజా సమస్య లపై బీజేపీ ఎల్లవేళలా కొట్టాడుతనే ఉంటుంది అని బీజేపీ పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ అన్నారు ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాత్,బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి కొండ నరేష్, మెరుగు శ్రీనివాస్, నరసయ్య, కనకయ్య, చొప్పదండి శ్రీనివాస్, దేవరాజ్, వెంకటేష్, కోడం రవి, అంకారపు రాజు, తదితరులు పాల్గొన్నారు



# మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన కోలగని శ్రీనివాస్

- రూ.49 లక్షల అభివృద్ధి పనుల ఫైల్ పై తొలి సంతకం చేసిన మేయర్

- అభినందనలు తెలియజేసిన బిజెపి శ్రేణులు, నగరపాలక సంస్థ కమిషనర్ , కార్పొరేటర్లు, సిబ్బంది

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ గా కొలగని శ్రీనివాస్ ఆదివారం రోజున మున్సిపల్ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ , కార్పొరేటర్ లు , మున్సిపల్ సిబ్బంది మేయర్ ను సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మేయర్ కోలగని శ్రీనివాస్ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి అవసరాల కోసం రూ.49 లక్షల అభివృద్ధి పనులకు సంబంధించిన ఫైల్ మీద మొదటి సంతకం చేశారు. ఈ సందర్భంగా మేయర్ కోలగని మాట్లాడుతూ తనకు మేయర్ గా అవకాశం కల్పించిన కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ , రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. బిజెపి పై నమ్మకంతో ప్రప్రధమంగా కరీంనగర్లో నగరపాలక సంస్థ బాధ్యతలను అప్పజెప్పిన పట్టణ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సహకారాలతో నగరపాలక సంస్థలోని 66 డివిజన్ల అభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తానన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు , పౌర సేవలు వేగవంతంగా అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థను ఆదర్శవంతంగా , మరింత సుందర నగరంగా తీర్చిదిద్దడానికి అందరికి సహకారంతో ముందు కొనసాగుతామని చెప్పారు.






## నూతన వధూవరులను ఆశీర్వదించిన చేతులు నాగేశ్వరావు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ పిబ్రవరీ 22**

ఖమ్మం నగరం 14వ డివిజన్ మధుర నగర్ పొదిలగిరి సత్యవతి కుమారుడు ప్రవీణ్ అనూష పెళ్లి వేడుకల్లో మామిల్లగూడెం ఉష హరిఫంక్షన్ హాల్ లో ఆదివారం మ్యారేజ్ జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చేతులు నాగేశ్వరరావు పొదిలభూపతి పొదిల బిక్షం బొల్లు సైదులు వాగదాన్ని రఘు తోట లింగయ్య తదితరులు ఆశీర్వదించారు



## ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏదులాపురం నూతన చైర్మన్, వైస్ చైర్మన్, మూడో వార్డు కౌన్సిలర్ లకు సన్మానం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ పిబ్రవరీ 22**

ఆదివారం ఉదయం సాయి గణేష్ నగర్ లోని ఏదులాపురం మున్సిపల్ ఛైర్మన్ క్యాంప్ ఆఫీస్ లో నూతనంగా ఎన్నికైన ఏదులాపురం మున్సిపల్ ఛైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ ఛైర్మన్ తమ్మినేని నవీన్, మూడో వార్డు కౌన్సిలర్ కొమరగిరి సత్యావతి సుమన్ లను ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువా లు కప్పి,బొకేలు అందచేసి.సన్మానించారు.ఈసందర్బంగా ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోదాటి గిరి మాట్లాడుతూ తాము ప్రతి రోజు స్విమ్మింగ్ చేసే గురుదక్షిణ ఫౌండేషన్ మున్నేరు ప్రాంతం ఏదులాపురం మున్సిపల్ పరిధిలో ఉన్నందువల్ల గౌరవ సూచకంగా నూతనంగా ఎన్నికైన ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లను కలిసి సన్మానించామని, అదేవిధంగా మూడో వార్డు నుండి మా అసోసియేషన్ ఎక్జిక్యూటివ్ మెంబర్ కొమరగిరి సుమన్ భార్య సత్యావతి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన సందర్భంగా వారిని కూడా ఈరోజు సన్మానించామని పేర్కొన్నారు.ప్రతి రోజు దాదాపు రెండు వందల మంది స్విమ్మర్లు గురుదక్షిణ ఫౌండేషన్ దగ్గర మున్నేరు లో ఈత కొడుతుంటామని, వేసవి సెలవుల్లో పిల్లలు ఎక్కువ సంఖ్యలో వస్తారని దాదాపు నాలుగు వందల మంది పైగా ఉంటారని, మున్నేరు కు నిర్మిస్తున్న కరకట్ట కు రెండు వైపులా మెట్లు నిర్మించాలని ఏదులాపురం మున్సిపల్ ఛైర్మన్ ను కోరినట్లు తెలిపారు.ఈత నేర్చుకోవడానికి బాలికలు, మహిళలు కూడా వేసవిలో వస్తారని వారి సౌకర్యార్థం రెండు స్నానపు గదులు బట్టలు మార్చుకోవడానికి ప్రభుత్వం నుండి ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సిరిపురపు బుజ్జి, అధ్యక్షుడు కోదాటి గిరి, ప్రధాన కార్యదర్శి మందపల్లి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొనకంచి వీరభద్రం,గౌరవ సలహాదారులు కనకం జనార్ధన్ రావు, జాయింట్ సెక్రటరీ లు షేక్ జానీమియా, బోయిన విశ్వనాథం, ఎక్జిక్యూటివ్ మెంబర్ లు కొమరగిరి సుమన్,ఏ.యన్.ఆర్.,దోనే నాగేందర్ రెడ్డి,పద్మనాభ రెడ్డి,నల్లు వెంకట్ రెడ్డి,కొలికపాక నాగేశ్వరరావు,మద్ది నాగేశ్వరరావు,పరమేష్,మోరం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. కోదాటి గిరి అధ్యక్షులు ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్





## నూతన, డి ఎస్పీ ని మర్యాద పూర్వకంగా కలిసిన దోసపాటి

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 22,పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు, డి ఎస్పీ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వెంకన్న బాబును శనివారం వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి, శాలువాతో సత్కరించి,జ్ఞాపికను అందజేసిన దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, శివకామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు.



## సీనియర్ హమాలి మేస్త్రీ సామకూరి శంకరయ్య మృతి బాధాకరం

- సామకూరి శంకరయ్య కు నివాళులు అర్పించిన సిపిఐ, ఏఐటీయూసీ

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 22, పినపాక ప్రతినిధి..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం, మొండికుంట గ్రామానికి చెందిన సీనియర్ హమాలి మేస్త్రి.....మండలంలో ఉన్న హమాలి కార్మికులకు ఉపాధి కల్పించి ఎంతోమందికి ఉపాధి కల్పించి మేస్త్రిలుగా తీర్చిదిద్దిన సామకూరి శంకరయ్య అనారోగ్య కారణంగా మృతి చెందడం బాధాకరమని...సిపిఐ, ఏఐటీయూసీ నాయకులులి అన్నారు... ఆదివారం ఉదయం వారి నివాసానికి వెళ్లి సామకూరి శంకరయ్య మృతదేహాన్ని సందర్శించి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు..ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వర్లు, మొండికుంట బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు సర్వకృష్ణ,దేవారపు దేవేంద్ర,దేవల్ల సంతత,వేపూరి వెంకన్న,కోడి వెంకన్న,మహిపతి, ఏఐటీయుసీ తులసి,ఆనంద రావు, ఆకుల అండయ, తోట మల్లయ్య, జంలాల రామము, గలతోచి సాంబశివరావుతదితరులు పాల్గొన్నారు.



# వార్డుల్లో తిరగండి.. సమస్యలు తీర్చండి!

వారంలో ఐదు రోజులు.. రోజుకు

రెండు గంటలు ప్రజల్లో ఉండాల్సిందే

ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే 'రోల్ మోడల్'గా తీర్చిదిద్దుతాం

కౌన్సిలర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దిశానిర్దేశం

మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అనిత బాధ్యతలు స్వీకరణ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ పిబ్రవరి 22**

ఏదులాపురం : “ఎన్నికల వరకే రాజకీయం.. గెలిచిన తర్వాత ఏ పార్టీ వారైనా ప్రజా ప్రభుత్వం తరపున పేదవాడికి సేవ చేయాల్సిందే. పదవి అనేది అధికారం కాదు, బాధ్యత అని గుర్తించాలి“ అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పెద్దతండాలోని మున్సిపల్ కార్యాలయంలో ఏదులాపురం నూతన మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత బాధ్యతల స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఫీల్డ్ లో ఉంటేనే వ్యవస్థ బాగుపడుతుంది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి నూతన ప్రజాప్రతినిధులకు తనదైన శైలిలో దిశానిర్దేశం చేశారు. ప్రజలు నమ్మి ఓటేశారని, కేవలం కుర్చీలకే పరిమితం కాకుండా నిత్యం క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశించారు. “ప్రతి కౌన్సిలర్ వారంలో ఐదు రోజులు, ఉదయం పూట రెండు గంటలు తప్పనిసరిగా వార్డుల్లో పర్యటించాలి. ప్రతి పనికి నిధులు అవసరం లేదు, మీరు బాధ్యతగా తిరిగితేనే అధికారులు, సిబ్బంది పనితీరు మెరుగుపడుతుంది“ అని ఆదేశాలు జారీ చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని, తాగునీటి సమస్యలు, మురికినీరు నిలవకుండా చూడటం, నాలాల కబ్జాలను అడ్డుకోవడంపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 15 రోజుల్లో మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, అప్పటికి ప్రతి వార్డు సమస్యపై కౌన్సిలర్లకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.

ఇందిరమ్మ ఇంటి వేడుకలో ఆత్మీయత. అనంతరం సత్యనారాయణపురంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడి గృహ ప్రవేశ వేడుకకు మంత్రి హాజరయ్యారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపి, ఆత్మీయంగా పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. పేదల సంక్షేమమే ఈ ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ , కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# నూతన కల్యాణ మండపం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న గాదె

- ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సామాన్యులందరికి అందుబాటులో

- ప్రముఖ సంఘ సంస్కర్త గాదె మాధవ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 22, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం పట్టణ ప్రముఖ వైద్య నిపుణులు,స్వాతి హాస్పిటల్ అధినేత డాక్టర్. పిన్నింటి రాజశేఖర్ తమ్ముడు పిన్నింటి బాలాజీ - సత్యవతి ఎస్ వీ కే కన్వెన్షన్ కల్యాణ మండపం ప్రారంభోత్సవం లక్ష్మి నగరం లో జరిగింది...ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొని వారికీ శుభాకాంక్షలు తెలియజేసిన అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి గ్రామ నివాసి,భద్రాచలం పట్టణ ప్రముఖ సంఘ సేవకులు ,లయన్స్ గాదె మాధవరెడ్డి .. అనంతరం వారు మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతంలో సామాన్య ప్రజలందరికి అందుబాటులో ఉండే విధంగా కల్యాణ మండపాన్ని నిర్మాణం చేపట్టడం అభినందనీయమని అన్నారు..ఈ కార్యక్రమంలో వారితో పాటు డాక్టర్ రాజశేఖర్, కమల, తాళ్లపూడి రాము, జక్కం ప్రసాద్, రామలింగేశ్వరరావు, ఓంకారం ఫ్రూట్స్ రత్నం, కంటా కృష్ణ, నరసింహ



చారీ, విమల్ వాచ్ భరత్, మిత్రులు, లయన్స్ క్లబ్ మెంబెర్స్ పాల్గొన్నారు.

# ఓణిల అలంకరణ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే, విప్ రేగా కాంతారావు

**నేషనలిస్ట్ వాయిస్ఫిబ్రవరి 22, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ కి చెందిన మడిపల్లి వెంకటేశ్వర్లుబిరమాదేవి దంపతుల కుమార్తె వైష్ణవి పుష్పలంకరణ వేడుకకు ఆదివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు & పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు విచ్చేసి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ





యూత్ మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు చంచు రామ్మూర్తి, మడిపల్లి రమేష్, కొమ్ము రాంబాబు, మురికిపూడి అశోక్, మడిపల్లి వెంకటేశ్వర్లు, రమణయ్య, శెట్టిపల్లి శేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# “చర్చకు రమ్మంటే.. కారుతో గుద్దేస్తారా?

“263 ఎకరాల భూదాహం.. నాడు నయీంతో

కబ్జాలు, నేడు డిగ్రీ కాలేజీపై కన్ను.

నిలదీస్తే దాడులు.. ప్రశ్నిస్తే హౌస్ అరెస్టులు.. ఇదా ఇందిరమ్మ రాజ్యం?

“నాడు దొంగ సారా.. నేడు భూకబ్జాలు.

షబ్బీర్ అలీ చీకటి చరిత్రను ఎండగట్టిన బీజేపీ“

కామారెడ్డిలో ఎమ్మెల్యేపై కాంగ్రెస్ దాడిని తీవ్రంగా ఖండించిన బీజేపీ

రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు

నెల్లూరి కోటేశ్వరరావు.

డిగ్రీ కాలేజీ భూములను కాపాడేందుకు ప్రాణత్యాగానికైనా

సిద్ధమన్న కాటిపల్లి రమణారెడ్డికి బీజేపీ అండ.

**ఖమ్మం, నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 23.**

కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే అది కబ్జాకోరులకు, మాఫియా ముఠాలకు రెడ్ కార్పెట్ వేసినట్లేనని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కామారెడ్డి వేదికగా కాంగ్రెస్ గూండాలు సృష్టించిన బీభత్సాన్ని, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ భూదాహాన్ని ఆయన ఆధారాలతో సహా ఎండగట్టారు. బీజేపీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. “కామారెడ్డిలో బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక.. అడుగడుగునా ఆయనను అడ్డుకోవాలని చూస్తే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పతనం ప్రారంభమైనట్లే“ అని హెచ్చరించారు.

**చర్చకు రమ్మంటే.. కారుతో గుద్దేస్తారా?**

కామారెడ్డిలోని 263 ఎకరాల ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భూములు, సరస్వతీ శిశుమందిర్, అరోరా ఇంజనీరింగ్ కాలేజీ ఆస్తులపై కాంగ్రెస్ రాబందుల కన్ను పడిందని వారు ఆరోపించారు. “ఆ భూముల్లో అక్రమాలు జరుగుతున్నాయని బురదజల్లిన కాంగ్రెస్ నేతలకు మా బీజేపీ ఎమ్మెల్యే సింహంలా సవాల్ విసిరారు. ‘అవినీతి నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తా.. దమ్ముంటే శిశుమందిర్ వద్దకు డాక్యుమెంట్లతో చర్చకు రండి‘ అని రమణారెడ్డి పిలుపునిస్తే.. కాంగ్రెస్ నేతలకు వణుకు పుట్టింది. చర్చకు రాకుండా, మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి అనే కాంగ్రెస్ గుండాను పంపి.. నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి కారుతో వేగంగా గుద్ది చంపే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన మా బీజేపీ కార్యకర్తలు ఆ కారును అడ్డుకుని, ఎమ్మెల్యే ప్రాణాలు కాపాడి కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టారు. ఇది ప్రజాస్వామ్యమా? లేక గూండా రాజ్యమా?“ అని కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు.తమ తప్పులను



కప్పిపుచ్చుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులను వాడుకుంటోందని బీజేపీ మండిపడింది. రమణారెడ్డిని, అలాగే ఆయనకు అండగా వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావును హౌస్ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించింది. “ఇది కేవలం ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది. మా ఎమ్మెల్యేను ముట్టుకుంటే రేపటి నుంచి గ్రామాల్లోకి కాంగ్రెస్ నేతలను ఎలా తిరగనిస్తామో చూస్తాం. మాకేం జరిగినా సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత అని రమణారెడ్డి చేసిన శంఖారావానికి రాష్ట్ర బీజేపీ మొత్తం అండగా ఉంటుంది“ అని స్పష్టం చేశారు.

**దొంగ కట్టెలు, దొంగ సారా వ్యాపారమే ఆయన పునాది.**


అసలు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ రాజకీయ ప్రస్థానం ఎలా మొదలైందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని వారు ఈ సందర్భంగా వివరించారు. “దొంగ కట్టెలు, దొంగ సారా అమ్ముకుంటూ బతికిన వ్యక్తి షబ్బీర్ అలీ. ఇప్పటికీ ఆయనపై ఫారెస్ట్ ఆఫీసులో కేసులు ఉన్నాయి. తనను పైకి తెచ్చిన బట్టు పోచయ్య లాంటి పెద్ద మనుషులను మోసం చేసిన చరిత్ర ఆయనది. మున్సిపల్ పర్మిషన్ లేకుండా 5 అంతస్తుల భవనం కట్టిన ఈ పెద్దమనిషి.. ఇప్పుడు నీతులు చెబుతున్నారా?“ అని ఎద్దేవా చేశారు.నయీం గ్యాంగ్‌తో కబ్జాలు.. మున్సిపల్ పదవుల అమ్మకాలు.గతంలో కేఆర్ రాజారెడ్డి 100 ఎకరాల భూమిని గ్యాంగ్‌స్టర్ నయీంను అడ్డుపెట్టుకుని లాక్కున్నారు. మురళీధర్ రెడ్డి, కాశారాం లాంటి అమాయకుల భూములను గుంజుకున్నారు. ఆర్డీవోలను బెదిరించి 1500 గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. నిన్నటి దాకా రైతుల ఉసురుపోసుకునేలా మాస్టర్ ప్లాన్ స్కామ్ చేశారు. చంద్రశేఖర్ రెడ్డి దగ్గర కోటి రూపాయలు, కైలాష్ శ్రీనివాస్ దగ్గర 18 లక్షలు.. ఇలా మున్సిపల్ చైర్మన్ పదవులను అంగట్లో అమ్ముకున్న దళారి షబ్బీర్ అలీకి.. నిజాయితీగా ప్రజా సేవ చేస్తున్న కాటిపల్లి వెంకటరమణారెడ్డిని విమర్శించే స్థాయి లేదు,“ అని వారు ఉద్ఘాటించారు. ప్రజల ఆస్తులకు బీజేపీయే శ్రీరామరక్ష.కామారెడ్డి వేదికగా కాంగ్రెస్ అరాచకాలపై రేగిన ఈ మహా సంగ్రామం రేపు రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తుందని వారు హెచ్చరించారు. ప్రజా ఆస్తులను, ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఒక వైపు ఎమ్మెల్యే రమణారెడ్డి, మరోవైపు భారతీయ జనతా పార్టీ అహర్నిశలు పోరాడుతుందని.. కాంగ్రెస్ కబ్జాకోరుల పతనం కామారెడ్డి గడ్డ మీదే ప్రారంభమైందని వారు సంచలన ప్రకటన చేశారు.ఈ సమావేశం లో రాష్ట్ర నాయకులు వక్కలంక సుబ్రమణ్యం, సన్నీ ఉదయ ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, నాయకులు అల్లిక అంజయ్య, రవి రాథోడ్, రవి గౌడ్, తాజ్మనోథ్ భద్రం, శాసనాల సాయి రామ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయం ను కలిసిన సర్పంచ్ తెల్లం నాగమణి, ఆలయ అర్చకులు

- పలు అభివృద్ధి కార్యక్రమాలకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే పాయం

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 22, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం,సంద్రల బోడు గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం నాగమణి ఉపసర్పంచ్ కొంద్రు విజయకుమారి అలాగే పార్టీ సీనియర్ నాయకులు అయినటువంటి కారం రామారావు కొంద్రు రామారావు తెల్లం వీరభద్రం అలాగే పార్టీ కమిటీ చైర్మన్ కోంద్రు నాగేశ్వరావు సభ్యులు కుంజా వెంకటమ్మ ఊకె నాగరాజు తెల్లం నాగరాజుబండ్ల సిరిగుట్ట దేవస్థానం ప్రధాన అర్చకులు తెల్లం నాగరాజు మన శాసనసభ్యులు అయినా శ్రీ పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. సంక్షేమ పథకాలు అభివృద్ధిలో భాగంగా మన గ్రామ పంచాయతీకి వాటర్ ట్యాంక్, సిసి రోడ్ల నిర్మాణం, కరెంటు స్తంభాల ఏర్పాటు, మరియు అదనపు ఇందిరమ్మ ఇల్లు ఏర్పాటు దిశగా శ్రీ పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. ఇటీవల శ్రీ పాయం వెంకటేశ్వర్లు మన గ్రామ పంచాయతీని దత్తత తీసుకోవడం మీ అందరికీ కూడా తెలిసిన విషయమే.




# మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

- లైటింగ్ ఏర్పాటు చేసి, రోడ్డు ప్రమాదాలను, దుమ్ము, ధూళి నివారించాలి...

- ప్రజల ఆరోగ్యాలను, ప్రాణాలను కాపాడాలి...

- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి.



**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 22, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేపట్టి , లైటింగ్ ఏర్పాటు చేసి, రోడ్డు ప్రమాదాలను, దుమ్ము, ధూళిని నివారించాలని, ప్రజల ప్రాణాలను, ఆరోగ్యాలను కాపాడాలని, సాంబాయిగూడెం గ్రామంలోని విద్యుత్తు తదితర స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం స్థానిక శాసనసభ్యులు పాయం. వెంకటేశ్వర్లు కు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి వినతి పత్రం అందజేశారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రహదారిలో బొగ్గు టిప్పర్లు, ఇసుక లారీలు, ఇతర వాహనాలు విపరీతంగా రాకపోకలు సాగించడం వలన రోడ్డు మొత్తం గుంతల మయంగా తయారైందని, దీంతో ఈ రహదారిలో అనేక ప్రమాదాలు జరిగి, అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని, గాయాల పాలవుతున్నారని, దీనికి తోడు రోడ్డు డ్యామేజ్ అయిన దగ్గర బీటీ వేసి ప్యాచ్ వర్క్ చేయవలసి ఉండగా, రోడ్డు వెంబడి దుబ్బ, యాష్ ,కంకర పోయడం వలన వాహనాల రాకపోకల సందర్భంగా విపరీతమైన దుమ్ము లేస్తూ, ఆ ప్రాంతం గుండా ప్రయాణించలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు పాయం. వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి, ఆర్ అండ్ బి అధికారులకు ఫోన్ చేసి రోడ్డు మరమ్మత్తులు వెంటనే ప్రారంభించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు... అలాగే సాంబాయిగూడెం గ్రామంలోని విద్యుత్తు, తదితర స్థానిక సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

# ఆర్థిక సాయం అందజేత

నేషనలిస్ట్ వాయిస్‌రామన్నపేట మండలం ఫిబ్రవరి 22

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన ఆవనగంటి పార్వతమ్మ ఇటీవల చౌటుప్పల్ లో రోడ్డు ప్రమాదానికి గురైంది.ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటుండగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, వెల్లంకి మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సాయంను గ్రామ బీఆర్ఎస్ నాయకులు పాశం సతీష్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. వీరి వెంట కనుతాల రాజశేఖర్ రెడ్డి, పర్నే నవీన్ రెడ్డి ఉన్నారు.



# టీ జి ఇ హైట్స్ సముదాయంలో భాగస్వామ్యం కావాలి - ఏలూరి శ్రీనివాసరావు

ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్

ఖమ్మం పోలేపల్లి లోని టీ జి ఇ హైట్స్ లో ఉద్యోగులు సమావేశం టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ తరపున నిర్వహించటం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరి శ్రీనివాసరావు టీజీవో రాష్ట్ర అధ్యక్షులు టిజిఈజేఏసీ సెక్రెటరీ జనరల్ హాజరయ్యారు. ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ టీ జి ఇ హైట్స్ వర్క్ పురోగతిని సమీక్షించారు పనులు వేగవంతంగా పూర్తి అవుతున్నాయని మార్చి 15వ తారీకు వరకు నాలుగు టవర్స్ లోని సెల్లార్ లో పార్కింగ్ పనులు పూర్తి అవుతాయని మరియు నాలుగు టవర్స్ కి పెయింటింగ్ రిపేర్ వర్కులు పూర్తి అవుతున్నాయని ఇంటర్నల్ రోడ్స్ వర్క్ నడుస్తుందని , ఇప్పటివరకు ప్లాట్లు బుక్ చేసుకున్న వారికి బ్యాంకు లోన్ శాంక్షన్ చేయడానికి అవసరమైన డాక్యుమెంటేషన్ ప్రొసీజర్ ను కంప్లీట్ చేస్తున్నామని దీనికి సహకరించడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి వచ్చిన బ్యాంక్ మేనేజర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగుల గేటెడ్ కమ్యూనిటీలో భాగస్వామ్యం కావాలని కోరారు. మార్చ్ 15వ తారీఖున జరిగే ఉద్యోగ సమ్మేళనాన్ని హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు సకల ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . ఈ సందర్భంగా డిప్యూటీ సీఈఓ గా పదోన్నతి పొందిన ఏలూరి శ్రీనివాసరావు ని ఉద్యోగ సంఘ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీవో అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి, టీఎన్జీవో అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరు శ్రీకాంత్, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, టీజీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేష ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు ఉషశ్రీ, టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెడ్ ఎస్ జైపాల్, టీజీవో మాజీ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, ఎస్బిఐ కవరాజు నగర్ బ్రాంచ్ మేనేజర్ కట్టుకూరి వెంకటేశ్వర్లు, ఎన్ ఎస్ టి బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, డిగ్రీ కళాశాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం గోపి, మాధవరావు, యుటిఎఫ్ అధ్యక్షులు రంజాన్, హాస్టల్ వెల్ఫేర్ జిల్లా అధ్యక్షులు రుక్మారావు, నెల్లూరు నాగేశ్వరరావు, విజయ, టీఎన్జీవో జిల్లా నాయకులు కోణార్, మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు, టీజీవో కార్యవర్గ సభ్యులు పుష్పరాజ్, సతీష్ వేణు మనోహర్ రావు, టీజీవో కొత్తగూడెం జిల్లా బాధ్యులు మహేష్, దస్రు, రవి కిరణ్, గుంటుపల్లి వేణుగోపాల్ రావు, దేవేందర్, మెడికల్ అండ్ హెల్త్ ఫోరం అధ్యక్షులు సైదులు, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్ రావు, మరియు హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు గెజిటెడ్ అధికారులు ఉద్యోగ సంఘ నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.








# సాయి నిత్విక్ ఎంగేజ్ మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న దూసరి సింగారపు కొల్లి

ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ పిబ్రవరీ 22

ఆదివారం ఖమ్మం జి ఎమ్ ఆర్ ఫంక్షన్ హాల్లో రాఘవపురం గ్రామానికి చెందిన కొల్లి సీతయ్య కుమారుడు సాయినిత్విక్ ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు సిపిఐ మండల నాయకులు సింగారపు సత్యనారాయణ కొల్లి రవి



# పెద్ద తూప్రా తండాలో ఇందిరమ్మ గృహప్రవేశానికి విచ్చేసిన ప్రకాష్ గౌడ్

## మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గణేష్ నాయక ఆధ్వర్యంలో కార్యక్రమం

శంషాబాద్. ఫిబ్రవరి 22. నేషనలిస్ట్ వాయిస్

ఇల్లు లేని పేద ప్రజలందరికీ సొంత ఇల్లు నిర్మించి ఇవ్వడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. పెద్ద తూప్రా తండా గ్రామపంచాయతీ పరిధిలో గృహ నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఆదివారం నిర్వహించారు. లబ్ధిదారుడు కేతావత్ శోభ- శీను దంపతులకు ఇందిరమ్మ పథకం కింద మంజూరి అయిన ఇంటి మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్. మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొడిగంటి చంద్రరెడ్డి హాజరయ్యారు. ప్రకాష్ గౌడ్ నూతన గృహానికి రిబ్బన్ కట్ చేసిన అనంతరం లబ్ధిదారులైన శోభ శ్రీనివాస్ నాయక్ లకు





నూతన వస్త్రాలను కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సాత్విక నాయక్. పాండు నాయక్. ముడవత్ ఈర్య. నానావత్ లక్ష్మణ్ . పంచాయతీ సభ్యులు కేతావత్ సాలి గణేష్ నాయక్. వర్త్య శైలజ రామ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# తాటిపాముల తండాలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే

## బిలిసాంప్రదాయ నృత్యాలతో ఘనంగా స్వాగతం పలికిన మహిళలు

నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి


శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామ అనుసంధాన తండాలో భాగ్యమ్మ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం హాజరయ్యారు ఈ సందర్భంగా మొట్టమొదటిసారిగా తమ తండాకు వచ్చిన ఎమ్మెల్యే కి తండావాసులు డప్పు వాయిద్యాల మధ్యన సాంప్రదాయ నృత్యాలు చేస్తూ పూలవర్షం కురిపిస్తూ ఎమ్మెల్యే కి ఘనంగా స్వాగతం పలికారు అనంతరం భాగ్యమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులకు నూతన వస్త్రాలను అందించి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా భాగ్యమ్మ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మాకు సొంత ఇల్లు లేదని, అడవి ప్రాంతంలో ఉండే మా ఇంట్లోకి పాములు తేళ్లు వస్తున్నాయని ఇల్లు మంజూరు చేయాలని గత ప్రభుత్వంలో పదేపదే మాకు ఇల్లు ఇప్పించండి అని మొరపెట్టుకున్న అధికారులు ప్రజాప్రతినిధులు ఎవరూ పట్టించుకోలేదని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని 5 లక్షల రూపాయలు రావడంతో తాము నూతన గృహాన్ని నిర్మించుకొని నేడు గృహప్రవేశం చేసుకుంటున్నామని భాగ్యమ్మ తెలిపింది నిరుపేదల సొంత ఇంటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలకు హాజరవుతూ ఆ ఇంటి పెద్ద కొడుకుల దంపతులకు నూతన వస్త్రాలు అందిస్తున్న వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి కి భాగ్యమ్మ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం ఎమ్మెల్యే గ్రామసులతో మాట్లాడారు ఈ సందర్భంగా వారు తండా అభివృద్ధికి కావలసిన పలు అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన సంవత్సరం లోపల మీ తండాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తారని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శ్రీరంగపురం మండల నాయకులు, తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# 5,116,రూ, విరాళం అందించిన ఎస్సై సుగుణకర్

దండేపల్లి పిబ్రవరి-22నేషనలిస్ట్ వాయిస్

దండేపల్లి మండలం నర్సాపూర్ గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సూర్యనారాయణ మూర్తి దేవాలయశీ నిర్మాణం కొరకు ఆదివారం 5,116=00 రూపాయలు విరాళం సమర్పించిన మండలం లోని నెల్కి వెంకటాపూర్ గ్రామనివాసులు నెల్కి సుగుణాకర్(ఎసై ) శ్రీమతి కళ్యాణి కుటుంబ సభ్యులు వారికి వారి కుటుంబానికి సూర్య భగవానుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు దీవించారు



# నూతన మేయర్ బాధ్యతలు స్వీకారణ

దండేపల్లి పిబ్రవరి-22నేషనలిస్ట్ వాయిస్

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ గా శ్రీ ధర్ని మధుకర్ మరియు డిప్యూటీ మేయర్ గా సల్ల రమ్య-మహేష్ పదవీ బాధ్యతల స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ నగరాభివృద్ధికి కట్టుబడి, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నూతన మేయర్ డిప్యూటీ మేయర్ అడుగులు వేయాలని కోరుకుంటూ అభినందనలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో కమిషనర్ గారు, కార్పొరేటర్లు, నాయకులు, మహిళా నాయకురాలు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..



# డిసిసి అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కొమురం భీం ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

జన్నారం 22 ఫిబ్రవరినేషనలిస్ట్ వాయిస్

వికారాబాద్ జిల్లా, అనంతగిరిలో జరుగుతున్న “సంఘటన సృజన్ అభియాన్” కార్యక్రమంలో భాగంగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు నిర్వహిస్తున్న పది రోజుల శిక్షణ శిబిరం రెండవ రోజు కార్యక్రమంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు.ఈ శిక్షణ శిబిరంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హాజరై, పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం,నాయకత్వ వికాసం వంటి అంశాలపై మార్గదర్శనం చేశారు.పార్టీని గ్రామ స్థాయి నుండి మరింత బలపర్చడం, కార్యకర్తలతో సమన్వయం పెంపొందించడం, రాబోయే ఎన్నికల కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం వంటి అంశాలపై ప్రత్యేక చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ, శిక్షణలో పొందిన సూచనలను జిల్లాలో అమలు చేసి, పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.



# క్యూ సెట్ ఇన్స్టిట్యూట్ ను ప్రారంభించిన చైర్పర్సన్ దేవర సమతారెడ్డి, వెంకట్ రెడ్డి, ఆగిరెడ్డి, శైలజా ఆగిరెడ్డి

**రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నేషనలిస్ట్ వాయిస్**

**ఫిబ్రవరి 22**





చేవెళ్ల యువత ప్రభుత్వాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి సాధించాలని అన్నారు. ఆదివారం చేవెళ్ల మున్సిపల్ పట్టనకేంద్రంలో ఆలూరు గ్రామానికి చెందిన జె. శ్రీధర్ ఏర్పాటు చేసిన "క్యూ సెట్ " కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ అకాడమీని 15వ వార్డు కౌన్సిలర్ శైలజా ఆగిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ఆగిరెడ్డి, ప్రొప్రైటర్ శ్రీధర్ లతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి ఆదివారం ఇన్స్టిట్యూట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో డిజిటల్ యుగంలో కంప్యూటర్ వాడకం సర్వసాధారణం అయిపోయిందని, కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని విద్యార్థులు, నిరుద్యోగులు కంప్యూటర్ శిక్షణ విధిగా తీసుకోవాలని చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి అన్నారు. వేసవికాలంలో దాదాపు అన్నిపాఠశాలలు, కళాశాలలు హాలిడేస్ ప్రకటిస్తాయనే విషయం మనందరికీ తెలిసిందేనని, చేవెళ్ల పట్టణ కేంద్రంలో వ్యవసాయం మార్కెట్ ఎదురుగ చంద్రారెడ్డి నగర్ కాలనిలో ఏర్పాటు చేసిన ""క్యూ సెట్ ""ఇన్స్టిట్యూట్ లో విద్యార్థులు, నిరుద్యోగ యువతీ, యువకులు ఈ విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని, ఈ క్యూ సెట్ ఇన్స్టిట్యూట్లో చేరి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని స్కిల్స్ ను పెంపొందించుకోవాలని అన్నారు. ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు, జే.శ్రీధర్, డైరెక్టర్లు జి. శ్రీనివాస్, కే. శేషుకుమార్ లు మాట్లాడుతూ.. చేవెళ్ల పట్టణంలోని క్యూ సెట్ కంప్యూటర్ అకాడమీలో.. అతి తక్కువ ఫీజుతో ఎం ఎస్ ఆఫీస్, డి. సి. ఏ.,సి. లాంగ్వేజ్,ఫోటో షాప్, టాలీ, డి. టి. పి. వంటి డిజిటల్ మార్కెటింగ్ కోర్సులను కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని నిర్వాహకులు శ్రీధర్ తెలిపారు. ఈ సదవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులతో పాటు గ్రామీణ ప్రాంత విద్యార్థులు, యువతి, యువకులు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్రాంచ్ వచ్చేసి చేవెళ్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా చంద్రారెడ్డి నగర్ కాలనీలో క్యూ సెట్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ ఉంటుందని, ప్రతిరోజు ఉదయం 9:00 నుంచి సాయంత్రం 6గంటల వరకు ఇన్స్టిట్యూట్ ఓపెన్ చేసి ఉంటుందని,కంప్యూటర్ శిక్షణనే కాకుండా కెరీర్ గైడెన్స్ నుకూడా అదనంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతంతో పాటు పట్టణ ప్రాంత నిరుపేద విద్యార్థులు యువతి యువకులు నిరుద్యోగులు కంప్యూటర్ పై నాలెడ్జ్ లేకపోవడం ఆలోచించదగ్గ విషయమని అన్నారు. మీ మీ క్వాలిఫికేషన్ ను బట్టి కోర్సులను నిర్ణయించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, కోర్సును నేర్చుకునేందుకు కనీసం రెండు నెలల నుంచి మూడు నెలల సమయం తప్పక పడుతుందని, శిక్షణ సమయంలో సమయపాలన పాటిస్తూ.. కంప్యూటర్ శిక్షణకు సహకరించడం ద్వారా నాణ్యమైన కంప్యూటర్ స్కిల్స్ నేర్పించేందుకు ఆస్కారం ఉంటుందని, క్యూ సెట్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు శ్రీధర్, శ్రీనివాస్, శేషుకుమార్, ఆలూరు మాజీ ఉపసర్పంచ్ కసిరి వెంకటేష్, తదితరులుపాల్గొన్నారు.

# భారత విద్యా ప్రదాత మౌలానా ఆజాద్

**జమ్మికుంట: ఫిబ్రవరి 22,నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఈరోజు మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి వేడుకలు యూత్ కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మొహమ్మద్ దౌలత్ పాషా ఆధ్వర్యంలో పూలదండ వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి సజ్జాద్ మొహమ్మద్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ స్వతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి అఖిలభారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అతి చిన్న వయసులో బాధ్యతలు చేపట్టి తనదైన శైలిలో స్వాతంత్ర ఉద్యమాన్ని ఉధృతపరిచి నాడు స్వాతంత్ర తర్వాత భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా నెహ్రూ క్యాబినెట్లో అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశం ఈరోజు ఇంత అభివృద్ధిలో ఉందంటే నాడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ వేసిన బీజమే అని గర్వంగా చెప్పుకోవచ్చు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి సలీం, యూత్ కాంగ్రెస్ హుజరాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పాతకాల రమేష్, చీూఖ× కరీంనగర్ జిల్లా కార్యదర్శి అజ్మత్, స్టార్ రఫీ, అయ్యూబ్, పాషా, సల్లు బాబా, అశ్రఫ్, హాజీ, రషీద్, జావీద్, అహ్మద్, ఫాకురుద్దీన్, గఫ్ఫార్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.





# హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నేషనలిస్ట్ వాయిస్ రుద్రంగి**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశంలో పాల్గొన్న అనంతరం స్థానిక హనుమాన్ టెంపుల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు.హనుమాన్ దీక్షలు ప్రారంభం అయిన సందర్భంగా అంజన్న మాల ధరించిన స్వాములతో కలిసి అంజన్న స్వామిని దర్శించుకొని ప్రజలందరూ సంతోసంగా ఉండాలని వేడుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో,మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య,సర్పంచ్ గండి నారాయణ,ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, కొమిరె శంకర్,పాల్గొన్నారు...



# ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశాలు

**కమలాపూర్: ఫిబ్రవరి 22,నేషనలిస్ట్ వాయిస్**

ఈరోజు హుజూరాబాద్ నియోజకవర్గం, కమలాపూర్ మండలం, కొత్తపల్లి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల కార్యక్రమానికి కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్ హాజరై, గృహప్రవేశం చేసుకుంటున్నా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను శాలువాతో సత్కరించి అభినందించనైనది. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారని, తర్వాత పది సంవత్సరాలు పరిపాలించిన కేసీఆర్ పేదలకు ఒక ఇల్లు కూడా కట్టించలేదని, నేడు మళ్లీ మన రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పేదల సొంతింటి కల నెరవేరిందని తెలుపుతూ, ఈ పేదల కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డి కి, మన నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబుకి రుణపడి ఉండాలని కోరినారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు డాక్టర్ రమేష్, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



కమలాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో



# ఆబాది జమ్మికుంటలో గుప్త నిధుల కోసం తవ్వకాలు

**జమ్మికుంట: ఫిబ్రవరి 22,నేషనలిస్ట్ వాయిస్**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గుప్త నిధుల కోసం తవ్వకాలను చేపట్టారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత వారం రోజుల నుండి స్థానిక వ్యక్తి సహాయంతో వేరే జిల్లాల నుండి కోయ పూజారులను, ముస్లిం గురువులను, తీసుకొచ్చి వారం రోజుల నుండి తవ్వకాలను స్థానిక మహబూబ్ అలీ పట్టా భూమిలో అక్రమంగా గుప్త నిధుల కోసం శనివారం రోజున అర్ధరాత్రి తవ్వుతుండగా ఏమో శబ్దాలు వినిపిస్తున్నాయని స్థానికంగా ఉండే ప్రజలు వచ్చేసరికి ఆ భూమిలో మంటలు పెట్టినట్టు వ్యక్తులు గమనించి వారి దగ్గరికి వెళ్లి ప్రశ్నించగా స్థానిక మాజీ ప్రజా ప్రతినిధి సహకారంతో తవ్వకాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఇలాంటి ఘటనలో ఈ ప్రాంతంలో ఏనాడు జరగలేదు. గుప్త నిధుల కోసం వచ్చిన పూజాలను చూసి వారు చేసిన పూజలను చూసి స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు వెంటనే ప్రభుత్వ అధికారులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న మాజీ ప్రజాప్రతినిధిపై వేరే జిల్లా నుండి ఇక్కడికి వచ్చి తవ్వకాలు చేపట్టిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకొని మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకొని,ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



# హిందూ ముస్లిం భాయి భాయి మనమందరం ఒకటే అంటూ

## ముస్లిం గురుకుల పాఠశాల ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన యువ నాయకుడు బోడెపుడి రాజా

**ఖమ్మం నేషనలిస్ట్ వాయిస్ పిబ్రవరీ 22**



ఖమ్మం నగరంలోని బాలుర గురుకుల పాఠశాలలో 250 మంది మైనార్టీ పిల్లలు చదువుతున్నారు.. తనవంతుగా ఆదివారం ఇఫ్తార్ విందుని ఏర్పాటు చేశారు ఇఫ్తార్ తర్వాత మైనార్టీ సోదరులతో కలిసి నమాజ్ చదివారు.బిజెపి చేస్తున్న మత విద్వేషాలను, రెచ్చగొడుతున్న తీరును బోడెపుడి రాజా తిప్పి కొట్టారు తెలంగాణలో బిజెపికి స్థానం లేదని తెలంగాణ ప్రజలు చైతన్యవంతులు ఇలాంటి మతవిద్వేషాల రెచ్చగొట్టే పార్టీలను దగ్గర తీసుకోరని హితువు పలికారు....
ఈ కార్యక్రమం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మైనార్టీ యువ నాయకులు అజీమ్, జావీద్,ఆధ్వర్యంలో జరిగింది సోహెల్, ఆమన్,జహీర్, బాబు,వంశీ, శంషుద్దీన్, గౌస్,తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# పలు దేవాలయాలను దర్శించుకున్న నూతన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్

**జమ్మికుంట: ఫిబ్రవరి 22,నేషనలిస్ట్ వాయిస్**

కర్నూలు జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో ఉన్న దేవాలయాలను నూతన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) దర్శించుకున్నారు. ఆయన వెంట వైస్ చైర్మన్ మొహమ్మద్ ముంతాజ్ అలీ , కౌన్సిలర్లు పొనగంటి రాము, పొనగంటి విష్ణు, కొలుగూరి సురేష్, మంద రాధ, దురపాటి చందన, చింతల శ్రీనివాస్ మరియు స్థానిక ప్రజా నాయకులు, భక్తులు పాల్గొన్నారుఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్టణ ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి, శాంతి సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ప్రజల ఆశీర్వాదాలతో బాధ్యతలు స్వీకరించిన తరువాత పట్టణంలో ఉన్న దేవాలయాలను దర్శించుకోవడం ఆనందంగా ఉందని చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గీతమందిర్ ఆలయ కమిటీ సభ్యులు.స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలిపారు.



# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నేషనలిస్ట్ వాయిస్ రుద్రంగి**

పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.లబ్ధిదారులు మాట్లాడుతూ తమ సొంతింటి కళను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి ఆనంద బాష్పలతో కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో,సర్పంచ్ గండి నారాయణ, మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతి,ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్,మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య, నాయకులు,ఎర్రం గంగానర్సయ్య,గడ్డం శ్రీనివాస్,తర్రె మనోహర్, కొమిరె శంకర్,తర్రె లింగం,పల్లి గంగాధర్,సుర యాదయ్య, అక్కినపెల్లి శ్రీనివాస్,దువ్వక గంగాధర్,,తదితరులు పాల్గొన్నారు..........







# శంషాబాద్ లో ముదిరాజ్ సంఘం కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి

## - కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. - ఎమ్మెల్సీ బండ ప్రకాష్. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ఈటల రాజేందర్. టిఆర్ఎస్ నాయకుడు కార్తీక్ రెడ్డి

**శంషాబాద్. ఫిబ్రవరి 22నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్రవ్యాప్తంగా బీసీ భవనాలను నిర్మించాలనె యోజనలో ప్రభుత్వం ఉన్నట్లు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. శంషాబాద్ లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్ తో కలిసి ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీహరి మాట్లాడుతూ కుల సంఘాల స్థానంలో బీసీల అందరికీ ఉపయోగపడే విధంగా బీసీ భవనాలను నిర్మించాలని ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదని తెలిపారు. బీసీలు కులాల వారీగా విడిపోకుండా కలిసికట్టుగా ఉండేందుకు ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని బీసీలకు పెద్దపీట వేసి వారి సంక్షేమం గురించి ఆలోచన చేస్తున్నదని వివరించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఇంత పెద్ద ఎత్తున భవనాన్ని నిర్మించడం చాలా సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. భవన నిర్మాణానికి సహకరించిన ప్రకాష్ గౌడ్ తో పాటు ఇతరులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ బీసీ బిడ్డగా తనను ఆదరిస్తున్న నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం వారి ఆత్మ గౌరవం కోసం ఎలాంటి అభివృద్ధి చేయడానికి అయినా తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ముదిరాజ్ సంఘ భవనానికి 50 లక్షల రూపాయలు కేటాయించాలని భవిష్యత్తులో కూడా వారికి అండగా ఉంటానని ప్రకాష్ గౌడ్ హామీ ఇచ్చారు. శాసనమండలి సభ్యుడు బండా ప్రకాష్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం తనకు కేటాయించిన పది కోట్ల రూపాయలను వివిధ ప్రాంతాల్లో ముదిరాజుల సంక్షేమం కోసం భవనాల నిర్మాణం కోసం కేటాయించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ముదిరాజులు కలిసికట్టుగా ముందుకు సాగి ఇలాంటి భవనాలను నిర్మించుకోవాలని సూచించారు. తెలంగాణ ముదిరాజ్ ఆత్మ గౌరవ భవనానికి మరిన్ని నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. శంషాబాద్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మెరుగు సురేష్ ముదిరాజ్. మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపీ ఈటెల రాజేందర్ ముదిరాజ్, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బి ఆర్ ఎస్ రాజేంద్రనగర్ ఇన్చార్జి కార్తిక్ రెడ్డి, శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, టీపీసీసీ సభ్యులు ముద్ద గోని వేణు గౌడ్, అందే బాబయ్య ముదిరాజ్, డివిల్ పాండు, బైరమోని మల్లేష్ ముదిరాజ్, జెడ్పి మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ జెడ్పిటిసి తన్వి రాజు ముదిరాజ్ , మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్. మాజీ సర్పంచులు ఆర్ గణేష్ గుప్తా రాచమల్ల సిద్దేశ్వర, యాటకారి సిద్దేశ్వర ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్ర రెడ్డి. జల్లపల్లి నరేందర్. మాజీ జెడ్పిటిసి బూర్కుంట సతీష్, పాలమకుల్ సర్పంచ్ కోటేష్ గౌడ్,మదనపల్లి సర్పంచ్ మౌనిక ఆంజనేయులు ముదిరాజ్, మాజీ కౌన్సిలర్లు జహంగీర్ ఖాన్, సంజయ్ యాదవ్. దయానంద్. అజయ్, తాజ్ బాబా. నాగారం సర్పంచ్ లింగశీ ముదిరాజ్, నాగర్ కుంట సర్పంచ్ మల్లేష్ ముదిరాజ్, కొందుర్గు మాజీ సర్పంచ్ యాదయ్య. సిద్ధాంతి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్ ఉపాధ్యక్షులు జెరుకోని శంకర్ ముదిరాజ్ పల్లెమన్ సిద్దేశ్వర్ ముదిరాజ్ ఎల్లయ్య, మేకల పవన్ కుమార్. తోటవిటల్. బొబ్బిలి మనోజ్. కుమార్ ముదిరాజ్ బొబ్బిలి







శేఖర్ మెరుగు కన్నయ్య. పల్లెమోన్ యాదగిరి. బండి రమేష్. ఉమామహేశ్వర్. హనుమంత్. లోకేష్. పిట్టల సుధాకర్. పల్లెమోని హరినాథ్. కొంకరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎ పీ ఎల్ అపోలో ట్యూబ్ లిమిటెడ్ నూతన కమిటీ ఏర్పాటు

## - వైస్ ప్రెసిడెంట్ నాగరాజు

**నేషనలిస్ట్ వాయిస్ )చిన్నశంకరంపేట ఫిబ్రవరి 22: ఆదివారం**

ఎ పీఎల్ అపోలో ట్యూబ్ లిమిటెడ్ వడియారం శివారులో పరిశ్రమలో నూతన కమిటీ ఆదివారం ఏర్పాటయింది. ఈ కమిటీని బి ఎం ఎస్ యూనియన్ మాజీ వైస్ ప్రెసిడెంట్ ఆర్ శీను ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ కే భాను ప్రసాద్ స్టోర్ వైస్ ప్రెసిడెంట్,( 1)డి నాగరాజు సెంట్రింగ్ వైస్ ప్రెసిడెంట్ (2), జి వెంకటి ప్రొడక్షన్ ఆఫీస్ సెక్రటరీ, జి రాజు ఎలక్ట్రికల్ ఈసీ మెంబర్ (1), ఆర్ యాదగిరి సెట్టింగ్ ఈసీ (2) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో బిఎంఎస్ జిల్లా జనరల్ సెక్రెటరీ కుళ్ళ నర్సింలు జిల్లా జయం సెక్రెటరీ కుంట రాజు కుమార్ మరియు కార్మికులు పాల్గొనడం జరిగింది.



# ప్రమాద బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే!!

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి నియోజకవర్గం అడ్డాకల్ మండలం కన్మనూరు గ్రామానికి చెందిన మీనిగ బాలయ్య నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురవడంతో కాలు విరిగిపోయింది ఈ క్రమంలో ఆదివారం కన్మనూరు గ్రామానికి వెళ్లిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న బాలయ్యను పరామర్శించి ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు ఇబ్బంది ఏమీ లేదని తనకు భరోసాగా నేనుంటానని ఎమ్మెల్యే బాధితుడికి ధైర్యం చెప్పారు కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు



# ప్రశాంతంగా 5 వతరగతి గురుకుల ప్రవేశ పరీక్ష

## - 3సెంటర్లలో1156 మంది హాజరు

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 22నేషనలిస్ట్ వాయిస్**

తెలకపల్లి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన 5వ తరగతి తెలంగాణ రాష్ట్ర గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్స్ ఏ ఆర్ లక్ష్మి, ఏ రశ్మిలు తెలిపారు. మండల కేంద్రంలో మొత్తం మూడు సెంటర్లను ఏర్పాటు చేయగా1200 మంది విద్యార్థులకు1156 మంది విద్యార్థులు హాజరు కాగా 44 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు వారు తెలిపారు తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 720మంది విద్యార్థులకు గాను686 విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరయ్యారని 34 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు వారు తెలిపారు అదేవిధంగా మహాత్మ జ్యోతిబాపూలే బిసి బాలికల గురుకుల పాఠశాలలో240 మంది విద్యార్థులకు గాను234హాజరు కాగా 06 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని అదేవిధంగా మహాత్మ జ్యోతిబాపూలే బిసి బాలుర గురుకుల పాఠశాలలో240 విద్యార్థులకు గాను236మంది విద్యార్థులు హాజరు కాగా 04 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు వారు తెలిపారు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోజన్నారం మండలమెజారిటీ సర్పంచులున్న ఫోరం

## - జన్నారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుదురే వెంకన్న

**జన్నారం 22 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్**




కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గెలుపొందిన సర్పంచులు సర్పంచులు అధికంగా ఉండడంతో తమ పార్టీ మెజారిటీగా ఉందని దీనికి ఇతరులు తామే సర్పంచుల అధ్యక్షులశీఅని ప్రచారం చేసుకోవడం సరికాదని జన్నారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కూదిరే వెంకన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం జన్నారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జన్నారం మండలంలో ఉన్న 29 గ్రామపంచాయతీలకు గాను 21 మంది సర్పంచులు తమ ఫోరంలో ఉన్నారని అన్నారు. ఒక పార్టీకి సంబంధించిన సర్పంచ్ కేవలం ఎనిమిది మందిని పెట్టుకొని ఒక సర్పంచ్ ఫోరం ను ఏర్పాటు చేసుకుని పత్రికా ప్రకటనలు ఇవ్వడం సరికాదన్నారు.నేటి నుండి మంచిర్యాల జిల్లా కేంద్రంలో సర్పంచు లకు నిర్వహించే శిక్షణా తరగతులకు మండల సర్పంచు లు తప్పక హాజరై సద్వినియోగంచేసుకోవాలని కోరారు.

# జనసేన పార్టీ జనరల్ సెక్రటరీ రామ్ తాళ్లూరి ఆధ్వర్యంలో పార్టీలో చేరికలు

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నేషనలిస్ట్ వాయిస్**

మేడ్చల్ నియోజక వర్గం దమ్మాయిగూడ డివిజన్లో సంపత్ నాయక్, శివారెడ్డి పరిచయం చేపిస్తూ దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని బండ్లగూడ ప్రాంతంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తళ్ళూరి ఆధ్వర్యంలో స్థానిక యువ నాయకుడు బీరం సాంబ శివ రెడ్డి తన అనుచరులు, కార్యకర్తలతో కలిసి జనసేన పార్టీలో అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆయనకు పార్టీ కండువా కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రామ్ తళ్ళూరి మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువత ముందుకు రావడం ఆనందకరమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే నాయకులకు పార్టీ ఎప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. బీరం సాంబ శివ రెడ్డి లాంటి యువ నాయకుల చేరికతో దమ్మాయిగూడ డివిజన్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయకులు ఆర్.కే సాగర్ ,సంపత్ నాయక్ , కత్తి సైదులు, ఉప్పల్ నియజకవర్గం సర్వేశ్వర్ రావు, సాయి కుమార్ , రమేష్ , వీరామహిళలు పద్మజ, అరుణా, లక్ష్మి తదితరులు పాల్గొని సాంబ శివ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువత, స్థానిక ప్రజలు, అభిమానులు హాజరై ఉత్సాహభరిత వాతావరణం నెలకొల్పారు.






# ఇందిరమ్మ రాజ్యం సొంతింటి కల సహకారం

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

ఆర్థిక స్తోమత సరిగా లేక, సొంత ఇల్లు నిర్మించుకోలేక, ఎదిగిన పిల్లలతో నానా అవస్థలు పడుతున్న నిరుపేదల సొంత ఇంటి కల నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో సకారం అవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తమకు సొంత ఇంటి కల నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ప్రతి ఇంటికి పెద్దన్నగా భరోసా కల్పిస్తూ నేనున్నానంటూ గృహప్రవేశానికి హాజరై నూతన వస్త్రాలు అందిస్తున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారుఆదివారం వనపర్తి నియోజకవర్గం అడ్డాకల్ మండల పరిధిలోని కన్మనూర్, గ్రామానికి చెందిన నంది మహేశ్వరి నంది రమేష్ అదే గ్రామానికి చెందిన ఆస్కాన్ని సత్యమ్మ కృష్ణయ్య అస్కానీ లక్ష్మమ్మ చంద్రయ్యనూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలకు వనపర్తి శాసనసభ్యులు హాజరై వారికి నూతన వస్త్రాలను అందించి అభినందించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేని మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి నేడు మా ఇంటి పెద్దన్నల చీర సారే అందిస్తున్న మిమ్మల్ని మీ ప్రభుత్వాన్ని భగవంతుడు ఎల్లప్పుడూ చల్లగా చూస్తారని వారు ఆశీర్వదించారుఅనంతరం బలిద్ పల్లి గ్రామానికి చెందిన కరుణ మన్యం ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంకు హాజరై వారికి నూతన వస్త్రాలను అందించారు అదే గ్రామానికి చెందిన లక్ష్మీ చెన్నయ్యల ఇందిరమ్మ ఇంటి గృహ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు అనంతరం పెద్ద మునగల్ చెడు గ్రామానికి చెందిన చుక్క చెన్నమ్మ బాలయ్య నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే దంపతులకు నూతన వస్త్రాలను అందించి అభినందించారు అనంతరం ఇందిరమ్మ దామోదర్ రెడ్డిల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే దంపతులకు నూతన వస్త్రాలను అందించారు పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో నిరుపేదలు సొంత ఇంటి కల నెరవేరక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని నేడు ఇందిరమ్మ రాజ్యంలో అర్హత ఉన్న నిరుపేదలందరికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లవేళలా అడ్డదండగా ఉండాలని ఎమ్మెల్యే వారికి సూచించారు కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్దలు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు, యువకులు మహిళలు, పాల్గొన్నారు



# గుండెపోటుతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం

**నేషనలిస్ట్ వాయిస్ చిన్నశంకరంపేట ఫిబ్రవరి 22 :-ఆదివారం**

చిన్న శంకరంపేట మండలంలోని బాగిర్తి పల్లి గ్రామానికి చెందిన ఉప్పరి లక్ష్మణ్, శనివారం మృతి చెందగా ఆదివారం మిత్రమండలి గ్రూపు సభ్యులు కుటుంబానికి ఆదివారం తమ వంతుగా 8000/రూ.ఎనిమిది వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని అందించినందుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# కాంగ్రెస్ నేతలు వీధి రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు

### కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై కాంగ్రెస్ శ్రేణుల దాడి వాళ్ల అరాచకాలకు నిదర్శనం..

### రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి కాంగ్రెస్ శ్రేణుల అరాచకానికి నిదర్శనమని, కాంగ్రెస్ నేతలు వీధి రౌడీల్ల ప్రవర్తిస్తున్నారని , రాష్ట్రవ్యాప్తంగా కూడా కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తల దాడులు దౌర్జన్యాలు , అరాచకాలు సర్వసాధారణమైపోయాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి అన్నారు. కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి క్యాంప్ ఆఫీస్ పై కాంగ్రెస్ నేతలు చేసిన దాడిని నిరసిస్తూ, రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ను అక్రమంగా అరెస్టు చేయడాన్నీ ఖండిస్తూ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ పాలనలో లా అండ్ ఆర్డర్ అదుపుతప్పిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే హోంశాఖ అట్టి పెట్టుకొని శాంతి భద్రతలను పరిరక్షించలేని దారుణ స్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు.శాంతి భద్రతలను పరిరక్షించలేని చేతకాని దద్దమ్మ ప్రభుత్వం రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ను అక్రమంగా అరెస్టు చేయడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల రౌడీయిజం రాష్ట్రంలో పెరిగిపోయిందన్నారు. నిత్యం రాష్ట్రంలో కాంగ్రెస్ నేతల అరాచకాలు , దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాడులు దౌర్జన్యాల సంస్కృతులను పెంచి ప్రోత్సహిస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై దాడి చేసిన కాంగ్రెస్





నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగుగ్గిలపు రమేష్,ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, నరసింహ రాజుకార్పొరేటర్లు బోయిన్పల్లి ప్రవీణ్ రావు,బండ రమణ రెడ్డిసోమిడీ వేణు ప్రసాద్,బండారి వేణు,సౌగాల కొమురయ్య,నాంపల్లి శ్రీనివాస్ తాటి ప్రభావతిఎన్నం ప్రకాష్ .కోడూరి చంద్ర బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ ,లోకేష్ నాయకులు వుగెలే సుధాకర్,దాసరి రమణ రెడ్డి తణుకు సాయి ,కుంట తిరుపతిజాడి బల్ రెడ్డి,అడిచేర్ల రాజుఉప్పర్పెల్లి శ్రీను, లడ్డూ ముందాడ తదితరులు పాల్గొన్నారు

## అధునాతన లాపరోస్కోపిక్, రోబోటిక్స్ సర్జరీలో ఫెలోషిప్‌లు అందుకున్న డాక్టర్ ప్రదీప్‌కుమార్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ గ్యాస్ట్రోఇంటెస్టినల్ ఎండోసర్జన్స్, ఎండోస్కోపిక్ అండ్ లాపరోస్కోపిక్ సర్జన్స్ ఆఫ్ ఏషియా ఆధ్వర్యంలో ఇటివల ముంబైలోని ది వెస్టిన్ ముంబై పోవై లేక్ లో 23వ గ్యాస్ట్రోఇంటెస్టినల్ ఎండో సర్జన్లు, లాపరోస్కోపిక్ సర్జన్ల అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సులో కరీంనగర్ శ్రీసాయి లైఫ్‌లైన్ హాస్పిటల్ చైర్మన్, రాష్ట్రంలోనే ప్రముఖ లాపరోస్కోపిక్ సర్జన్ సిహెచ్ ప్రదీప్ కుమార్ రోబోటిక్స్‌లో అధునాతన లాపరోస్కోపిక్ సర్జరీ, ఫాల్స్ రోబోటిక్స్ సర్జరీలో ఫెలోషిప్‌లు సాధించారు. ఈ రెండు ఫెలోషిప్‌లను ఈ సదస్సులో పాల్గొన్న అంతర్జాతీయ లాపరోస్కోపిక్ సర్జన్స్ చేతుల మీదుగా ఆయన అందుకున్నారు.



## స్వామివారి బ్రహ్మోత్సవాలకు ఎంపీని ఆహ్వానించిన ఆలయ అసిస్టెంట్ కమిషనర్

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**


ఎన్టీఆర్ జిల్లా ,గంపలగూడెం మండలం ,నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవా లు 2 8-2--2026 తేదీ నుండి5-3-2026 వరకు జరుగు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ వారిని ఆదివారము నాడు ఆహ్వానించడం జరిగిందని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నేల సంధ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు టి గోపాలచార్యులు, గ్రామ పెద్దలు బెల్లం మధుసూదన్ రావు, పామర్తి కొండలరావు, వనమా చిన్న అనంతరామయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## స్వామివారి బ్రహ్మోత్సవాలకు జిల్లా టిడిపి మహిళా అధ్యక్షురాలని ఆహ్వానించిన గ్రామ పెద్దలు

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**


ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, , నెమలి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ వేణుగోపాల స్వామివారి దేవాలయము నందు28-2-2026 తేదీ నుండి5 -3-2026 జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలకు రావలసిందిగా , కళ్యాణాన్ని తిలకించవలసిందిగా ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు గద్దె అనురాధ ను నెమలి ఆలయ అర్చకులు టి గోపాలచార్యులు, గ్రామ పెద్దలు బెల్లం మధుసూదన్ రావు, పామర్తి కొండలరావు, వనమా చినబాబు, సిబ్బంది వెంకటాద్రి తదితరులు ఆహ్వానించారు.



## నందిగామ మల్లన్న జాతరలో పాల్గొన్న బి గడిల శ్రీకాంత్ గౌడ్

**పటాన్ చెరు/నేషనలిస్ట్ వాయిస్**

పటాన్ చెరు మండలం నందిగామ గ్రామంలో జరిగిన శ్రీశ్రీశ్రీ బ్రహ్మరాంబిక మల్లికార్జున స్వామివారి జాతర మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న పటాన్ చెరు మాజీ జెడ్పీటీసి గడీల శ్రీకాంత్ గౌడ్. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ సుమలత శ్రీకాంత్ యాదవ్,నందిగామ మాజీ ఉపసర్పంచ్ పల్లె శ్రీశైలం,ఇస్నాపూర్ కౌన్సిలర్ మచ్చ కిషోర్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు మోట కృష్ణ ,బీఆర్ఎస్వీ నాయకులు మేరాజ్ ఖాన్ ,ఇస్నాపూర్ మాజీ వార్డు సభ్యులు గోవర్ధన్ రెడ్డి,గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## పోగొట్టుకున్న మొబైల్ ను బాధితునికి అందజేసిన పోలీసులు

**పెద్దపల్లి నేషనలిస్ట్ వాయిస్**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని కాల్వశ్రీరాంపూర్ పోలీసుల చొరవతో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను గుర్తించి బాధితునికి అందజేశారు.కాల్వశ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పంధీల గ్రామానికి చెందిన ధబేటా శ్రీకాంత్ తన మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు కేంద్ర ప్రభుత్వ మొబైల్ గుర్తింపు వ్యవస్థ (సీఈఐఆర్) పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి ఫోన్‌ను గుర్తించారు. అనంతరం ఈరోజు బాధితునికి ఫోన్‌ను అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, ఎవరైనా తమ సెల్ ఫోన్‌ను పోగొట్టుకున్నా లేదా దొంగతనానికి గురైనా వెంటనే సంబంధిత వివరాలను సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ విధానంతో పోగొట్టుకున్న మొబైల్‌ను తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్లు, అనుమానాస్పద వస్తువులు లేదా ఇతర విలువైన వస్తువులు దొరికినట్లయితే సమీప పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని సూచించారు.




## జిల్లా జోనల్ కో ఆర్డినేటర్ గా కృష్ణ

**కరీంనగర్ లీగల్ నేషనలిస్ట్ వాయిస్**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏఐసీసీ రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన స్టేట్ జోనల్ కోఆర్డినేటర్ గా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జిగా వడ్లూరు కృష్ణ నియమిస్తూ జాతీయ ఆర్ జి పి ఆర్ ఎస్ చైర్ పర్సన్ సునీల్ పవర్ ఉత్తర్వులు ఆదివారం జారీ చేశారు. కృష్ణ ప్రస్తుతం కరీంనగర్ జిల్లా లీగల్ సెల్ వైస్ చైర్మన్ ఉన్నారు. తన నియామనికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సుభాష్ యాకర్ , తెలంగాణ రాష్ట్ర రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన చైర్మన్ సిద్దేశ్వ ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. జోనల్ కో ఆర్డినేటర్ గా నియమితులైన కృష్ణ కు జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య, మీడియా కన్వీనర్ కొత్త ప్రకాశ్, భుక్య రజనీస్, నర్సింహ రెడ్డి, న్యాయ వాదులు సి హెచ్ శ్రీనివాస్, ముని వేణు గోపాల్, బి వేణు, కొత్తకోండ పరశురామ్, కిరణ్ అభినందనలు తెలిపారు.

## నూతన కాలనీలలో సమస్యల పరిష్కారానికి కృషి

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**అమీన్పూర్ /నేషనలిస్ట్ వాయిస్**

అమీన్పూర్ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పడిన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యతగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.అమీన్పూర్ డివిజన్ పరిధిలోని ప్రైడ్ పార్క్ కాలనీ లో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ఆదివారం పటాన్చెరు ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన సంస్కరణలలో భాగంగా ఇటీవల అమీన్పూర్ మున్సిపాలిటీ జిహెచ్ఎంసిలో విలీనం కావడం జరిగిందని తెలిపారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వెంటనే నిధులు కేటాయించాలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన జనాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ కౌన్సిలర్లు కృష్ణ, ఉపేందర్ రెడ్డి, గోపాల్, తలారి రాములు, అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.






PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656